
ఆంధ్రజ్యోతి

****

ANDHRAJYOTHY



నల్లగొండ

5

గురువారం 24 ఏప్రిల్ 2025

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442

యాదాద్రి : 1800 425 7106

సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 66

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.150	230	260
సూర్యాపేట	రూ.165	220	250
నల్లగొండ	రూ.142	206	234

ఉష్ణోగ్రత గరిష్ఠం 40.0 । కనిష్ఠం 25.0



ఫల రాజుకు కష్టాలు

పండ్లలో రారాజు అంటే ఎవరికైనా టక్కున గుర్తొచ్చేది మామిడి కాయ. మెరిసే ఎండలో రకరకాల రంగులతో కనువిందు చేసే మామి డి కాయల కోసమే వేసవి ఎపుడు వస్తుందా అంటూ ఎదురు చూసే వారు ఉన్నారంటే అతియోశక్తి కాదు. మార్కెట్లో ఎన్ని రకాల పండ్లు ఉన్నా మామిడిదే అగ్ర స్థానం. అటువంటి రారాజుకే బండెడు కష్టాలు వచ్చి పడ్డాయి. ప్రతి కూల వాతావర ణం మామిడి సాగుకు ప్రతిబంధకం గా మారింది. నడి వేసవి వచ్చినా మార్కెట్లో మామిడి కాయలు అంతగా కనిపిం చడం లేదు.

- (ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ వ్యవసాయం)


- వేసవి వచ్చినా తగ్గిన మామిడి
- ఐదేళ్లుగా తగ్గుతున్న దిగుబడులు
- ప్రతికూల వాతావరణమే కారణం

రాష్ట్రంలో మొత్తం 3లక్షల ఎకరాలు, ఉమ్మడి జిల్లాలో 24,584 ఎకరాల విస్తీర్ణంలో మామిడి సాగవుతోంది. సూర్యాపేట జిల్లాలో 11,460, యాదాద్రి జిల్లాలో 10,874, నల్ల గొండ జిల్లాలో 2,250 ఎకరాల్లో మామిడి సాగవుతోంది. ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా బంగినపల్లి రకం 95శాతం సాగవుతోంది. దోశేరి, హిమాయత్, కేసరి, మల్లిక అనే రకా లను తినడానికి, జ్యూస్ రకాలు, చెరుకుర సాలు, చిన్న, పెద్ద రసాలు, పచ్చళ్లకు జలాల్, నీలం, తెల్లగులాబీ రకాలు సాగవుతున్నాయి.

ఈ ఏడాది గడ్డుకాలం

రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లా పూర్ మామిడికి ప్రసిద్ధి. ఈ ప్రాంతంలో పం డిన బంగినపల్లి మామిడిని బాద్‌షా అని పిలుస్తారు. ఈ ప్రాంతం నుంచే అధికంగా మామిడి అరబ్ దేశాలకు ఎగుమతి అవుతోంది. ఉమ్మడి జిల్లాలో సైతం బంగినపల్లి అధికంగా సాగవుతోంది. ఈ ఏడాది ఆశించి న స్థాయిలో దిగుబడులు రాక రైతులు నష్టాలపాలయ్యారు. వేసవిలో సాధారణం గా మార్చి నెల వచ్చిందంటే మామిడి రాక మొదలవుతుంది. ఈ సారి మాత్రం ఏప్రిల్ నెల ముగుస్తున్నా ఆశించిన స్థాయిలో మా ర్కెట్లో ఈ పండ్లు కనిపించడం లేదు. ఈ ఏడాది మామిడికి గడ్డుకాలంగా నిలిచింది. మామిడిలో జనవరిలో పూత దశకు వస్తుం ది. ఈ సారి మాత్రం ఫిబ్రవరిలో పూత వచ్చింది. మార్చి వరకు మంచు కురవడం తో పూత దశలో తేనె మంచు పురుగు, బూడిద తెగులు కాయలకు ఆశించి తీవ్ర నష్టాన్ని కలిగించినట్లు శాస్త్రవేత్తలు చెబు తున్నారు. సాధారణంగా మామిడిలో ఎక రానికి 5-6టన్నులు దిగుబడి వస్తుంది. ఈ ఏడాది 2-3టన్నులకు మించి దిగు బడి రాలేదు. మామిడి యజమాన్యం లో సమస్యలు, నీటి కొరత, తోట లు సుమారు 20 ఏళ్ల క్రితం

- మిగతా 7వ పేజీలో...



కాంగ్రెస్‌లో సంస్థాగత సందడి

హస్తం పార్టీలో పదవుల పందేరానికి రంగం సిద్ధమవుతోంది. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యాచరణలో భాగంగా మండల స్థాయి నుంచి పీసీసీ దాకా కార్యవర్గా లను ఏర్పాటు చేసేందుకు అగ్రనాయకత్వం రూట్‌మ్యాప్‌ను ఖరారు చేసింది. ఈ మేరకు ఈ నెల 25 నుంచి మే 20వరకు సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)

కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యం ఇస్తూనే మహిళలు, యువతకు పదవు ల్లో పెద్దపీట వేయాలని అధిష్ఠానం సూత్రప్రాయంగా నిర్ణయించడం, ఇకపై పార్టీ కమిటీలే అన్ని నిర్ణయాల్లో కీలక పాత్ర వహిస్తాయనే సంకేతా లతో వీటిని దక్కించుకునేందుకు నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారు. మరోవైపు పార్టీ పదవులతో సరిపుచ్చకుం డా, పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పదేళ్లపాటు సైనికు ల్లా పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు నామినేటె డ్ పదవులు ఇవ్వాలని, ఇప్పటికే జాప్యం చేశారని, ఇంకా జాప్యం చేస్తే ఎలా అని పదవులను ఆశిస్తు న్న ఆశావహులు ఒత్తిడి తెస్తున్నారు. మొత్తంగా పార్టీ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణుల్లో సందడి మొదలైంది.

2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు

కాంగ్రెస్‌లో మండల, బ్లాక్, డీసీసీ పదవుల్లో సీనియర్లకే ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. 2017 నుంచి పార్టీలో ఉన్నవారికే పదవులు ఇవ్వాలని సూచించారు. పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణపై బుధ వారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో ఆమె ఈ మేరకు కీలకమైన సూచనలు చేశారు. పార్టీ మండల అధ్యక్షులు మొదలు బ్లాక్ కాంగ్రెస్, డీసీసీ అధ్యక్ష పదవుల్లో ఈ నియమం పాటించాలని ఆదేశించారు. మహిళలు, యువతకు ప్రాధాన్యం పెంచాలని సూ చించారు. డీసీసీలు, మండల, బ్లాక్ కమిటీలే ఇకపై పార్టీలో క్రియాశీలక పాత్ర వహిస్తాయని, ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికలోనూ డీసీసీల సూచన లను పరిగణనలోకి తీసుకుంటామని ఇప్ప టికే సంకేతాలివ్వడంతో ఈ పదవులు దక్కిం చుకునేందుకు నేతల్లో పోటీ మొదలైంది. సంస్థా గత ఎన్నికల నిర్వహణ నిమిత్తం జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా

- మిగతా 7వ పేజీలో...

- రేపటి నుంచి మే 20వరకు సమావేశాలు
- 2017 నుంచి పార్టీలో ఉన్నవారికే పదవులని స్పష్టత
- మండల స్థాయి నుంచి డీసీసీ వరకు పదవుల నియా మకాలకు కసరత్తు
- నామినేటెడ్ పదవు లు మరింత జాప్య మయ్యే అవకాశం

నామినేటెడ్ మరింత జాప్యమేనా?

సంస్థాగత కమిటీల నియామకాలకు పార్టీ సన్నాహాలు చేస్తుండడంతో నామి నేటెడ్ పదవుల పంపకం మరింత జాప్యమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్న పదేళ్ల పాటు పార్టీని అం టిపెట్టుకొని ఉండడంతో పాటు, బీఆర్ఎస్‌ను ధీటుగా ఎదుర్కొన్న నాయకులు, అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్ ఆశించి భంగపడ్డ వారు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించిన నాయకులు రేపో, మా పో నామినేటెడ్ పదవులు వస్తాయని సంబరపడ్డారు. ఈ నేపథ్యంలో తాజాగా పార్టీ సంస్థాగత కమిటీల నియామకాల ఏర్పాటుకు సన్నా హాలు మొదలవడంతో మరికొంత కాలం వేచి ఉండకతప్పదనేఅభి ప్రాయం వ్యక్తమవుతోంది. కొందరు నామినేటెడ్ పదవులు ఆశి స్తున్న జిల్లా, నియోజకవర్గస్థాయి నాయకులకు పార్టీ డీసీసీ అధ్యక్షులుగా, ఇతర కీలక పదవులు అప్పగిస్తారనే చర్చ సైతం సాగుతోంది. దీంతో నామినేటెడ్ పదవుల ఆశావహు ల్లో ఒకింత గందరగోళం నెలకొంది. పార్టీలో నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నవారికి వాటిని ఇవ్వాల్సిందేనని, రెం డోతరం నాయకులకు పార్టీ బాధ్యతలు అప్పగించాలనే సూచనలు కొందరు సీనియర్ల నుంచి వస్తున్నాయి.

ఉమ్మడి జిల్లాకు పరిశీలకుల నియామకం

జిల్లాకు ఇద్దరు చొప్పున

భువనగిరి టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చా ర్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాలతో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీకి పీసీసీ పరిశీలకులను నియమిస్తూ పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి.మహేష్‌కుమార్‌గౌడ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాకు ఇద్దరు చొప్పున పరిశీలకులను నియమించారు. యాదాద్రి జిల్లాకు లకావత్ ధనవంతి, డాక్టర్ పులి అనిల్‌కుమార్‌ను, సూర్యాపేట జిల్లాకు డాక్టర్ బి.మురళీనాయక్, శత్రు బిజ్జిని, నల్లగొండ జిల్లాకు వి.శ్రీహరిముదిరాజ్, నసీర్ అహ్మ ద్‌ను నియమించారు. అదేవిధంగా యాదాద్రికి చెందిన పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిశీలకుడిగా, టి.బెల్లయ్య నాయక్‌ను నాగర్‌కర్నూలు జిల్లాకు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌ను జనగామ జిల్లాకు, కొండేటి మల్లయ్య, పున్న కైలాష్‌నేతను ములుగు జిల్లాకు పరిశీలకులుగా నియమిం చారు. పీసీసీ పరిశీలకులు జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో కలిసి పార్టీ కార్యక్ర మాలను సమన్వయం చేయాలని పీసీసీ అధ్యక్షుడు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



ఇంటికి పయనం

నేటి నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు

వేసవి సెలవులు రావడంతో హాస్టల్ విద్యార్థు లు ఇంటిబాట పట్టారు. ఈనెల 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. బుధ వారం జిల్లాలోని గురుకుల హాస్టల్ విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల్లోని హాస్టళ్లలో ఉండి విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు ప్రోగ్రెస్ రిపోర్టులు తీసుకొని ఇంటికి పయనమయ్యారు. వారితోపాటు తల్లిదండ్రులు రావ డంతో నల్లగొండ బస్టాండ్ కిటకిటలాడింది. విద్యార్థులు స్నేహితులకు వీడ్కోలు పలికి, వారి సామగ్రి తీసుకొని స్వగ్రామాలకు చేరారు.

స్టాఫ్ ఫొటో గ్రాఫర్- ఆంధ్రజ్యోతి, నల్లగొండ

అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలి

- టీబీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం



వేములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మెడికల్ స్టోర్‌ను పరిశీలిస్తున్న జాయింట్ డైరెక్టర్(టీబీ) డాక్టర్ రాజేశం

వేములపల్లి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): పీహెచ్‌సీలకు వచ్చే రోగులకు అవసరమైన మందులను నిత్యం అందుబాటులో ఉండేలా చూసుకోవా లని జాయింట్ డైరెక్టర్(టీబీ) డాక్టర్ రాజేశం అన్నారు. మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన డీఎంహెచ్‌వో శ్రీని వాస్‌తో కలిసి సందర్శించారు. పీహెచ్‌సీలోని ఫార్మసీ, స్టోర్‌రూమ్, పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం రాజేశం మాట్లాడుతూ ఫార్మసీ స్టోర్‌లోని మందుల కాలపరిమితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రోగులకు సరైన మందులు అందించాలని అన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాల్లో ఎవరికైనా టీబీ అనుమానిత లక్షణాలు ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే పరీక్ష లు నిర్వహించాలని సూచించారు.

చిన్నారులకు అవసరమైన వ్యాక్సిన్లతోపాటు పాము, తేలుకాటు వంటి ఇంజక్షన్లను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నా రు. అనంతరం డీఎంహెచ్‌వో శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, రోగుల పట్ల సహృదయ వా తావరణంలో మెలగాలన్నారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. వా రివెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో కేస రవి, జిల్లా ఫార్మసీ సూపర్‌వైజర్ వీరారెడ్డి, పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ సుచరిత పాల్గొన్నారు.

'భూభారతి' చరిత్రలో నిలిచిపోయే చట్టం

కలెక్టర్ ఇలా త్రిపాఠి



కేతేపల్లిలో సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, చిత్రంలో నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం

నార్కట్‌పల్లి, కేతేపల్లి, కట్టంగూరు, చిట్యాల, నకిరే కల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూభారతి చరిత్రలో నిలిచిపోయే బృహ త్తర చట్టమని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధ వారం నార్కట్‌పల్లి, కేతేపల్లి, కట్టంగూరు, చిట్యాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భూ వివాదాలేమైనా ఉంటే గతం మాది రిగా కోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా భూభారతి ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. సమస్య స్థాయిని బట్టి తహసీల్దార్ మొదలు కలెక్టర్ పరిధిలోనే వివాదా లను పరిష్కరించుకోవచ్చన్నారు. జూన్ 2 నుంచి భూమి ఉన్న ప్రతీ యజమానికి గుర్తింపు కార్డు భూదార్ అందజేస్తామన్నారు. ఏటా డిసెంబరు చివరి వారంలో రైతు సదస్సులు నిర్వహించి ఆ రెవెన్యూ గ్రామ పరిధిలోని రైతుల భూ వివరాలు ప్రకటిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మండలంలోని నక్కలపల్లి, శాపల్లి, తొండ్లాయి గ్రామాలకు చెందిన రైతులు కొందరు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న వివాదా లను కలెక్టర్ దృష్టికి తేగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 65వ నెంబరు జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన వారికి పరిహారం త్వరలోనే అందుతుందన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్ఏఐ పీడీకి లేఖరాస్తా నని హామీ ఇచ్చారు. రైతుల భూహద్దులు మ్యాపింగ్ చేసి ఆన్‌లైన్‌లో ఉంచుతామన్నారు. రెవెన్యూ అధికా రులు అవినీతి, అక్రమాలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగించే అధికారం కొత్త చట్టానికి ఉందని హెచ్చరిం చారు. ఎవరైనా మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసు కుంటే 30రోజుల్లో తహసీల్దార్ దీన్ని పరిష్కరించకుంటే 31వ రోజు ఆటోమెటిక్‌గా మ్యుటేషన్ అవుతుందన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, ప్రభుత్వం 'ధరణి' స్థానంలో నూతనంగా తెచ్చిన 'భూభారతి'తో భూములపై రైతులకు దక్కాల్సిన అన్ని రకాల హక్కులు దక్కుతాయన్నారు. ఈ చట్టంతో రైతుల భూ సమస్యలు 99శాతం మండల స్థాయిలోనే పరిష్కారమ వుతాయన్నారు. కేతేపల్లి నిమ్మలమ్మ చెరువును పట్టా భూముల పేరుతో పూడ్చుతున్న వారిపై చర్యలు తీసు కుని, నీటి నిల్వ సామర్థ్యాన్ని కాపాడాలని స్థానికులు కోరారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని పూడ్చివేతలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం కట్టం గూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. కార్యక్ర మాల్లో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, పౌరసరఫరాలశాఖ డీఎం హరీష్, ఆర్డీవో అశోక్‌రెడ్డి, నకిరేకల్ మునిసిపల్ కమిషనర్ బాలయ్య, చిట్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ నర్రా వినోద, తహసీ ల్దార్లు ఎల్.వెంకటేశ్వర్‌రావు, ఎన్.మధుసూదన్‌రెడ్డి, గుగులోతు ప్రసాద్, కృష్ణనాయక్, జమీరుద్దీన్, నాయ కులు బత్తుల ఊశయ్య, దార యాదయ్య, బింగి కొండయ్య, బండ సాగర్‌రెడ్డి, జెరిపోతుల భరత్, సిద్ద గోని స్వామిగౌడ్, నట్టు సత్తయ్య, వేముల సత్యం, ఎస్ కె.లతీఫ్, బయ్య ముత్తయ్య, కె.సైదులు, కె.శ్రీనివాసయా దవ్, కోట పుల్లయ్య, కె.మహేందర్‌రెడ్డి, మట్టి సాల్మన్, బీరం జాన్‌రెడ్డి, మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, ఏనుగు రఘుమారెడ్డి, పాల్గొన్నారు.

ధాన్యం ఎగుమతి వేగవంతం చేయాలి

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాల్లోన్ని ధాన్యం ఎగుమతులను వేగ వంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారుల ను అదేశించారు. బుధవారం మండలంలోని జీకే.అ న్నారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు.కొనుగోలు చేసిన ధాన్యం ఎగుమతి కావడం లేదని,దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వాతావరణంలో మార్పులతో వర్షాలు కురిస్తే తీవ్ర నష్టం జరుగుతుందని రైతులు వివరించారు. అనంత రం కలెక్టర్ ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. కేంద్రంలో సుమారు 150 రాశులు ఉన్నాయని, వెంట నే కొనుగోళ్ల వేగవంతం చేసి మిల్లులకు తరలించేం దుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించా రు.మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్‌తో మాట్లాడి లారీలు ఏర్పాటు చేయించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, డీఎస్‌వో పత్యానాయక్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్, తహసీల్దార్ శ్రీనివాస్, ఉన్నారు.

భూసమస్యలు పరిష్కరించేందుకే భూభారతి : పొంగులేటి



సూర్యాపేట జిల్లా నూతనకల్‌లో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నూతనకల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న భూసమస్యలు పరిష్కరించడానికే భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. బుధవారం సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో తెచ్చిన ధరణి చట్టం ఒక కుటుంబానికే పనికివచ్చిందన్నారు. భూభారతి చట్టం జూన్ 2 నుంచి అమల్లోకి వస్తుందన్నారు. తహసీల్దార్ స్థాయి అధికారే వచ్చి రూపాయి ఖర్చు లేకుండా రైతుల సమస్యలు పరిష్కరిస్తారన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న సాదాబైనామాల దరఖాస్తుదారులందరికీ పట్టాలు ఇస్తా మన్నారు. భూభారతి చట్టం పూర్తిస్థాయిలో ప్రజల్లోకి వెళ్లడంలో అధికా రులు బాధ్యత వహించాలన్నారు.

ఉగ్రవాదుల దాడి అత్యంతహేయం

రామగిరి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): జమ్మూ కశ్మీర్‌లో ఉగ్ర వాదుల దాడి అత్యంత హేయమని, మానవత్వానికే ఒక మచ్చ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. జమ్మూ కశ్మీర్ పహల్‌గామ్‌లో జరిగిన దాడిని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదు ల దాడి దేశంలోని హిందువులందరినీ అవమానించే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై ఉద్యమించాల ని, ఇలాంటి అమానుష చర్యలు జరగకుండా ప్రతీ భారతీయు డు గళం విప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు పిల్లి రామరాజు యాదవ్, చింతల ముత్యాలరావు, మంగనపల్లి కిషన్‌రావు, ఓరుగంటి వంశీ, పోతేపాక లింగస్వామి, మిర్యాల వెంకటేశం, రావెళ్ల కాశమ్మ, పకీర్ మోహన్‌రెడ్డి, పాశం శ్రీని వాస్‌రెడ్డి, సాయికిరణ్, తార, నీరజ, పిన్నింటి నరేందర్‌రెడ్డి, దేవి, గడ్డం మహేశ్, ఏరుకొండ హరి పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, నాయకులు

పార్టీని మరింత బలోపేతం చేయాలి

మీనాక్షి నటరాజన్



హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మీనాక్షి నటరాజ న్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, చౌటుప్పల్ టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల నాటికి గ్రామ స్థాయిలో కాంగ్రెస్‌ను మరింత బలో పేతం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. హైదరాబాద్‌లోని గాం ధీ భవన్‌లో బుధవారం మీనాక్షి నటరా జన్‌ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మర్యాద పూర్వ కంగా కలిసి పలు విషయాలు చర్చించారు. తనతో పాటు ఎంపీ గా పని చేసిన మీనాక్షి నటరాజన్‌ను మొదటి సారిగా రాజగోపాల్‌రెడ్డి కలిసి జిల్లాల వారీగా ఇన్‌చార్జీలు, పార్టీ బలోపేతం, స్థానిక ఎన్నికల నిర్వహణ తదితర విషయాలను చర్చించారు. ప్రభుత్వంతో పాటు పార్టీ కార్యక్ర మాల్లో మరింత క్రియాశీలక పాత్ర పోషించాలని రాజగోపాల్‌రెడి కి ఆమె సూచించారు. కాగా, గాంధీ భవన్‌లో ఈ ఇరువురు నేతల కలయి కకు రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుందన్న చర్చ సాగుతోంది.

తల్లీకుమార్తెల మృతిపై వీడని మిస్టరీ


- హత్యా.. ఆత్మహత్యా తేల్చడంలో జాప్యం •7లో..

రాయి.. రాగాలు

» చండూరు సమీపంలో వింత » నగారాబండగా స్థానికుల పిలుపు

రాయి రాగాలు పలుకుతోంది. దేనితోనైనా తాకితే వినసొంపైన శబ్దాలతో ఆశ్చర్యపరుస్తోంది. లయబద్ధంగా తాకితే మరింత రాగాలు పలుకుతోంది. ఇది ఎక్కడో కాదు నల్లగొండ జిల్లా చండూరు మునిసిపాలిటీ పరిధి శివారులోని పెద్దబండ రాయి. స్థానికులు ఆ బండ రాయిని ఏదైనా వస్తువుతో కొడుతూ ఆ శబ్దాలను ఆస్వాదిస్తుంటారు.

- (ఆంధ్రజ్యోతి-చండూరు)



రాయితో కొడుతూ శబ్దాన్ని వింటున్న స్థానికుడు సురేందర్‌రెడ్డి

చండూరు మునిసిపాలిటీ పట్టణశివారులో లకినేనిగూడెం, అంగడి పేట రెవెన్యూ పరిధిలో 172, 168 సర్వే నెంబరులో ఓ పెద్ద బండరాయి ఉంది. కొన్నేళ్ల కిందట ఈ బండరాయి విశిష్టతను గుర్తించిన గ్రామస్తులు నగారాబండగా పేరుపెట్టారు. మొత్తం ఏడు ఎకరాల విస్తీర్ణంలోని ఈ ప్రాంతం బండ మధ్యలో పెద్దగుండు ఉంది. దానిని అనుకుని మరో పెద్దరాయి కూడా ఉంది. ఆ గుండు రాయిని మరో రాయితే కొడితే కంచులా శబ్ధం వినిపిస్తోంది. ఆ రాయి నుంచి వచ్చే వివిధ రకాల సంగీత ధ్వనులు అబ్బురపరుస్తాయి. రాయి ప్రాధాన్యం తెలిసిన చుట్టు పక్కల ప్రజలు ఆహ్లాదం కోసం ఇక్కడికి వస్తుంటారు.

పర్యాటకంగా తీర్చిదిద్దాలి

చండూరు పట్టణానికి రెండు కిలోమీటర్లు దూరంలో ఉన్న ఈ బండ రాయిని చేరుకోవాలంటే రోడ్డు మార్గం లేదు. ఇక్కడికి వెళ్లే మట్టిదారిని బీటీ రోడ్డుగా మార్చి, చుట్టూ కంపచెట్లను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దితే సందర్శకులు పెద్దఎత్తున వచ్చే అవకాశం ఉంది. జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి పార్క్‌ను ఏర్పాటుచేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

కబ్జాకు గురైన స్థలం

చండూరు శివారులో ఏడు ఎకరాల ప్రభుత్వభూమిలో ఈ బండ రాయి ఉంది. దాని పక్కన పట్టాదారులు నలువైపులా ఆక్రమించుకోవడంతో, ప్రస్తుతం మూడుఎకరాలు మిగిలింది. కబ్జాకు గురైన ప్రభుత్వస్థలాన్ని సంబంధిత అధికారులు స్వాధీనం చేసుకుని ప్రజా ప్రయోజనార్థం కోసం ఉపయోగించాలని డిమాండ్ చేస్తున్నారు.

మానసిక ప్రశాంత కోసం ఇక్కడికి వస్తారు



చిన్ననాటి నుంచే నగారాబండ గురించి తెలుసు. మానసిక ప్రశాంతత కోసం స్నేహితులతో కలిసి తరచూ వస్తుంటాం. ఈ బండను రాయితో లయబద్ధంగా కొడితే వచ్చే శబ్దాన్ని విని ఆస్వాదిస్తాం. ఇక్కడికి వచ్చేందుకు రోడ్డు మార్గం లేకపోవడంతో ఇబ్బందిగా ఉంది. ప్రభుత్వం రోడ్డు నిర్మించాలి. ఈ స్థలం కొంతమేర కబ్జా చేశారు. అధికారులు స్పందించకుంటే ఆనవాళ్లు లేకుండా పోయే ప్రమాదం ఉంది.

- కళ్లెం సురేందర్‌రెడ్డి, స్థానికుడు

మత్తు వదిలిస్తున్నారు

» సూర్యాపేట జిల్లాలో ఈ ఏడాదిలో 4,950 కేసులు
» మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ప్రమాదాలు
» నియంత్రణకు డ్రంకెన్ డ్రైవ్ చేపట్టిన పోలీసులు
» ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు, జైలు
» కేసులకు సంబంధించి రూ.29లక్షల జరిమానాలు
» మద్యం తాగి పట్టుబడిన 13 మందికి జైలు

రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డుప్రమాదాలు ప్రజలను కలవరపెడుతున్నాయి. ఆయా ఘటనల్లో విలువైన ప్రాణాలు పోతున్నాయి. ప్రమాదాలకు అతివేగం, నిద్రమత్తు, సెల్‌ఫోన్ డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలు నడపడమేనని పోలీసులు పేర్కొంటున్నారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిని గుర్తించేందుకు ప్రతి రోజూ జిల్లాలో బ్రీత్‌ఎనలైజర్ల ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నారు. మోతాదుకు మించి తాగిన వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్ తరలిస్తున్నారు. దీంతో కోర్టు జరిమానాలు, జైలుశిక్ష విధిస్తోంది. ఇలా ఈ ఏడాదిలో సూర్యాపేట జిల్లా పరిధిలో 4,950 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఆయా కేసులకు సంబంధించి కోర్టు రూ.29లక్షల జరిమానాలను విధించింది. 13మందికి జైలు శిక్ష కూడా విధించారు.

- (ఆంధ్రజ్యోతి-సూర్యాపేటక్రైం)



సూర్యాపేట పట్టణంలో బ్రీత్‌ఎనలైజర్‌తో పరీక్షలు చేస్తున్న సూర్యాపేట ట్రాఫిక్ పోలీసులు

మద్యం తాగి వాహనాలు నడిపే వారికి చిక్కులు ఎదురుకానున్నాయి. ప్రతి రోజూ జిల్లాలో ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ వెళ్తే ఖచ్చితంగా పట్టుబడాల్సిందే. వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు పంపుతున్నారు. కోర్టుల్లో జరిమానాలు, జైలు శిక్ష విధిస్తున్నారు. జిల్లాలో అనేకమంది మద్యం తాగి పోలీసులకు పట్టుబడినప్పటికీ వారిలో మార్పు రావడంలేదు.

మత్తులో ప్రమాదాలు

మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. వీరి వల్ల మద్యం తాగని వారు కూడా ప్రమాదాలకు బారినపడుతున్నారు. మద్యం మత్తులో వాహనాలను అదుపు చేయలేకపోవడంతో ఎంతోమంది మృతి చెందడం, గాయపడుతున్నారు. సూర్యాపేట జిల్లా పరిధిలో మేళ్లచెర్వు ప్రాంతంలో ముగ్గురు యువకులు మద్యం తాగి రాత్రి వేళ బైక్‌పై వెళ్తూ ముందు వెళ్తున్న లారీని గుర్తించలేక ఢీకొట్టి అక్కడకక్కడే మృతి చెందారు. తాజాగా సూర్యాపేట పట్టణంలో ఓ వ్యక్తి మద్యం తాగి బైక్‌పై ఇంటికి వెళ్లే సమయంలో ముందు వెళ్తున్న మరో బైక్‌ను ఢీకొట్టి కిందపడ్డాడు. దీంతో తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో చోటు చేసుకున్నాయి.

నియంత్రణకు పోలీసుల చర్యలు

డ్రంకెన్ డ్రైవ్‌లను నియంత్రించేందుకు పోలీసులు సమావేశాలు, ప్రచార మాధ్యమాలు, పోస్టర్లతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా ఫలితాలు రావడం లేదు. మద్యం తాగి యథేచ్ఛగా వాహనాలు నడుపుతున్నారు. డ్రంకెన్ డ్రైవ్‌తో కలిగే అనర్థాల గురించి పోలీసులు సమావేశాలు ఏర్పాటుచేసి అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా సినిమా థియేటర్లు, సోషల్ మీడియాలో కూడా ప్రచారం చేస్తున్నారు.

జరిమానా నుంచి మొదలు

మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడితే వివిధ రకాలుగా చర్యలు చేపడుతున్నారు. మొదటిసారి పట్టుబడితే మద్యంశాతాన్ని బట్టి రూ.500 నుంచి రూ.5వేల జరిమానా విధిస్తున్నారు. రెండోసారి పట్టుబడితే జైలు శిక్ష పడుతోంది. రెండో, మూడోసారి పట్టుబడితే వారి డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేయిస్తున్నారు.

కఠినంగా వ్యవహరిస్తాం



మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరిస్తాం. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా ఎక్కడికక్కడ డ్రంకెన్ డ్రైవ్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నాం. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి జైలుశిక్షలు విధిస్తున్నారు. ప్రమాదాలు జరిగితే ఎంతోమంది విలువైన ప్రాణాలు పోతున్నాయి. తల్లిదండ్రులు పిల్లలను కనిపెట్టి ఉండాలి. పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు. ప్రతి ఒక్కరూ బైక్‌లపై ప్రయాణించేప్పుడు హెల్మెట్లు ధరించాలి. మద్యం మత్తులో వాహనాలు నడిపే వారి డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేయిస్తాం.

- కొత్తపల్లి నర్సింహ, ఎస్పీ, సూర్యాపేట జిల్లా

మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులకు శిక్ష

మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులకు శిక్ష విధించనున్నారు. డ్రైవింగ్ లైసెన్సు లేని మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల డ్రైవింగ్ పట్ల అనుభవం, ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన లేకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలాంటి సందర్భాల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు క్షతగాత్రులవుతున్నారు. అయితే జిల్లాలో మాత్రం ఇప్పటివరకు మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసిన సంఘటనలు లేవు.

యాదగిరిక్షేత్రంలో శాస్త్రోక్తంగా నిత్యపూజలు

యాదగిరిగుట్ట రూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో బుధవారం నిత్యారాధనపర్వాలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. వేకువజామున సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపిన ఆచార్యులు బిందె తీర్థంతో, సువర్ణ ప్రతిష్ఠా అలంకారమూర్తులను పంచామృతాలతో అభిషేకించారు. సహస్రనామ పఠనాలతో అర్చించారు. ఉత్సవమూర్తులను అలంకరించి సుదర్శన హోమం జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణతంతు నిర్వహించారు. సాయంత్రం అలంకార వెండిజోడు సేవలు, సహస్రనామార్చనలు కొనసాగాయి. అనుబంధ శివాలయంలో రామలింగేశ్వరుడికి నిత్యపూజలు, యాగశాలలో నిత్యరుద్రహవనం నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.17,12,456 ఆదాయం సమకూరినట్టు దేవస్థాన ఈవో భాస్కర్‌రావు తెలిపారు.



యాదగిరిగుట్టపై స్వామివారికి కల్యాణతంతు నిర్వహిస్తున్న అర్చకులు

నేత్రపర్వంగా మట్టపల్లివాసుడి కల్యాణోత్సవం

మఠంపల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : మట్టపల్లి శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో భక్తవత్సలుడి కల్యాణోత్సవాన్ని బుధవారం నేత్రపర్వంగా నిర్వహించారు. ఆద్యంతం హరినామ స్మరణతో జరిగిన ఈ పరిణయోత్సవ క్రతువులో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు నిత్యార్చనలు, అభిషేకాలు, హోమ పూజలు కొనసాగాయి. మధ్యాహ్నం వరకు విశేషపర్వాలు, అర్జిత సేవలు జరిగాయి. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో నవీన్, పాలకవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

చిట్యాలలో అస్తవ్యస్తంగా ట్రాఫిక్

చిట్యాల, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా చిట్యాలలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మిస్తున్న క్రమంలో వాహనాల దారిమళ్లింపు గతితప్పింది. ముఖ్యంగా నార్కట్‌పల్లి నుంచి భువనగిరి వైపు వెళ్లే వాహనాలు రెండు చోట్ల రోడ్డు క్రాస్ చేస్తుండటంతో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. భువనగిరి వైపు వెళ్లే వాహనాలకు ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట, బస్టాండ్ అవతల రెండు చోట్ల క్రాసింగ్ ఇచ్చారు. బస్టాండ్ అవతల నుంచి తిరిగివచ్చి మరల కనకదుర్గ గుడి వద్ద వాహనాలు మళ్లుతుండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. భువనగిరి వైపు వెళ్లే వాహనాలకు ఎస్‌బీఐ వద్ద ఒక్క చోటనే దారి మళ్లింపు ఇవ్వాలని స్థానికులు చెబుతున్నారు.



చిట్యాల కేంద్రంలో భువనగిరికి వెళ్లే మార్గంలో అస్తవ్యస్తంగా వాహనాల రాకపోకలు

వేసవి సెలవులొచ్చాయోచ్...

● నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ● ఆనందంతో ఇంటిముఖం పట్టిన విద్యార్థులు



పాఠశాలలు ముగియడంతో నల్లగొండలో విద్యార్థుల ఆనందం





స్వగ్రామాలకు వెళ్తున్న విద్యార్థులతోకిక్కిరిసిన నల్లగొండ ఆర్టీసీ బస్టాండ్, ట్రంకు పెట్టె, బ్యాగులతో వెళ్తున్న విద్యార్థి, తండ్రి



విద్యాసంవత్సరం ముగుస్తుండటంతో నల్లగొండ జిల్లా చిట్యాల మండలం నేరడలో విద్యార్థులతో కేక్‌కట్ చేయిస్తున్న ఉపాధ్యాయులు





భువనగిరి బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ, హాస్టల్ నుంచి అన్ని వస్తువులతో బస్టాండ్‌కు విద్యార్థిని

ఆధునిక పద్ధతుల్లో టమాటా సాగు



చిట్యాలలో సత్తిరెడ్డి సాగు చేస్తున్న టమాట తోట

(ఆంధ్రజ్యోతి-చిట్యాల)

నల్లగొండ జిల్లా చిట్యాలకు చెందిన కొణతం సత్తిరెడ్డి ఆధునిక పద్ధతుల్లో టమాటా సాగు చేస్తున్నారు. షెడ్‌నెట్, మల్చింగ్ షీట్, డ్రిప్ వంటి ఆధునిక పద్ధతులను ఉపయోగిస్తూ అధిక దిగుబడికి ప్రయత్నిస్తున్నారు. సత్తిరెడ్డి తన వ్యవసాయ భూమిలోని ఎకరన్నర భూమిలో టమాట సాగు చేస్తున్నారు. ఆధునిక పద్ధతుల్లో సాగు చేయడంతో పాటు ఎక్కువగా సేంద్రీయ ఎరువులు, అతి తక్కువగా రసాయన ఎరువులు ఉపయోగిస్తున్నాడు. భూమిని సారవంతం చేయడం కోసం ముందుగా జనుముతో దుక్కిదున్ని కొంత కోళ్ల ఎరువు వాడుతున్నట్లు తెలిపారు. టమాట సాగు కోసం జనవరిలో నారు పోసుకుని ఫిబ్రవరిలో మొక్కలు నాటాడు. ఇప్పటికే కాతకు వచ్చినప్పటికీ పంట పూర్తిస్థాయిలో చేతికి రావడానికి మరో 20రోజులు పట్టనుంది. తన అంచనా ప్రకారం ఎకరానికి 40 టన్నులు దిగుమతి వస్తుందని, అంటే ఎకరన్నరకు సుమారు 60 టన్నుల దిగుమతి వస్తుందని సత్తిరెడ్డి తెలిపాడు. మరో 20రోజుల్లో టమాటా ధర పెరుగుతుందని, రూ.20 నుంచి రూ.30 కిలో ధర ఉంటుందని 60టన్నులకు రూ.15లక్షల వరకు ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్లు రైతు తెలిపాడు. ఎకరానికి రూ.లక్ష వరకు ఖర్చు వచ్చిందన్నారు. అవసరమైనప్పుడు నిల్వ చేయడానికి వ్యవసాయక్షేత్రంలో చిన్న కోల్డ్ స్టోరేజీ కూడా ఏర్పాటు చేసుకున్నారు. పండించిన పంట విక్రయానికి చిట్యాల మార్కెట్‌తో పాటు సూర్యాపేట, హైదరాబాద్ మార్కెట్లకు తరలిస్తున్నట్లు తెలిపారు.

అధిక దిగుబడి సాధిస్తే నష్టాలు రావు



నేలతల్లిని సారవంతం చేయాలి, అప్పుడే అధిక దిగుబడి వస్తుంది. పుడమి తల్లి తనలో ఏందాచుకోదు. ఎప్పుడైనా ధర తక్కువగా ఉన్నా అధిక దిగుబడి సాధిస్తే నష్టాలు రావు. కష్టపడి పనిచేయాలి. శ్రద్ధగా చూసుకోవాలి.

- కొణతం సత్తిరెడ్డి, రైతు, చిట్యాల

విద్యుత్ మీటర్ పొందండిలా

(ఆంధ్రజ్యోతి- పెద్దఅడిశర్లపల్లి)



కొత్తగా ఇల్లు నిర్మించుకునే వారు విద్యుత్ మీటరు పొందడం, పేరు మార్పిడి కోసం అవగాహన లేక ఇబ్బంది పడుతుంటారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటారు. మీటరు కావాల్సిన వారు నేరుగా మీసేవా కేంద్రానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి. విద్యుత్ శాఖ సూచించిన రుసుము చెల్లించి మీటరు తీసుకోవచ్చు.

దరఖాస్తుతో జతచేయాల్సిన పత్రాలు

» ఇంటియజమాని ఆధార్‌కార్డు జిరాక్స్‌రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు.
» స్థలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ దస్తావేజు పత్రాల జిరాక్స్, గ్రామ పంచాయతీ నుంచి తీసుకున్న అనుమతిపత్రాలు.
» కిలోవాట్‌కు కేటగిరి-1 అయితే గ్రామీణ ప్రాంత వాసులు రూ.1570, పట్టణ, నగరవాసులు రూ.1470 చెల్లించాలి
» కిలోవాట్‌కు కేటగిరి-2 అయితే పట్టణ, నగరవాసులు రూ.2495, గ్రామీణ ప్రాంతాల్లో రూ.2095 చెల్లించాలి.
» పేరు మార్పిడికి స్థలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ దస్తావేజు జిరాక్స్ పత్రాలు,ఆధార్‌కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు.
» బాండ్ పేపర్‌కు రూ.100 , ఇతర చార్జీలకు రూ.195 చెల్లించాలి.

పుట్టిన గ్రామాన్ని, పాఠశాలను మరవద్దు





కంచర్ల రామకృష్ణయ్య జ్ఞాపకార్థం నిర్మించిన తరగతి గదులు, ప్రారంభిస్తున్న కుమారుడు, ఎన్నారై కంచర్ల ఉపేందర్‌నాయుడు

స్ఫూర్తి

● తండ్రి చదువుకున్న పాఠశాలకు ఎన్నారై దాతృత్వం
● రూ.18 లక్షలతో తరగతి గదుల నిర్మాణం

మోతె, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : పుట్టిన గ్రామాన్ని, చదువుకున్న పాఠశాలను మరవవద్దని సూర్యాపేట జిల్లా మోతె ఎంఈవో గోపాల్‌రావు అన్నారు. మండలంలోని నామవరం గ్రామానికి చెందిన ఎన్నారై కంచర్ల ఉపేందర్‌నాయుడు తండ్రి రామక్రిష్ణయ్య చదువుకున్న పాఠశాలలో ఆయన జ్ఞాపకార్థం రూ.18 లక్షలతో రెండు తరగతి గదులను నిర్మించారు. బుధవారం ఆయా తరగతి గదులను ఎంఈవో ప్రారంభించి, మాట్లాడారు. అంతకుముందు విద్యార్థులు కోలాటాలతో ఉపేందర్‌నాయుడుకు, అధికారులకు స్వాగతం పలికారు. తరగతి గదుల వివరాలు,పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సైన్స్ ల్యాబ్‌ను, ఆవరణను ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా ఎన్నారై కంచర్ల ఉపేందర్‌నాయుడు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పుట్టిన ఊరును, చదువుకున్న పాఠశాలను, గ్రామస్థులను మరువవద్దని, తాము ఎక్కడ ఉన్నా తమ పూర్వీకుల గ్రామం గొప్పగా ఉండాలనే ఆలోచనతో తమవంతుగా సహకారాలు అందించాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. పాఠశాలలోని సమస్యల పరిష్కారానికి తమవంతుగా కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఉపేందర్ నాయుడిని శాలువాలు, మెమోంటోతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బీఎల్ఎన్‌చారి, ఉపాధ్యాయులు కొత్తపల్లి రాంరెడ్డి, సుధీర్, సురేష్, మల్లయ్య, కోటేష్, మురళీ, మహిళా ఉపాధ్యాయులు, చిట్యాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చల్లగా ఉండాలని..



పెట్రోల్‌బంక్‌లోకి వచ్చిన కారులోని వ్యక్తులకు మజ్జిగ అందిస్తున్న సిబ్బంది

(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ)

వేసవిలో ఎండలకు గొంతు తడారిపోతుంటుంది. రహదారిపై ప్రయాణంతో మరింతగా దాహంతో అల్లాడుతుంటారు. చల్లని నీరు దొరికితే చాలనుకుంటాం. అనుకోకుండా అల్లం, జీలకర్ర వేసిన చల్లని మజ్జిగ గ్లాసు చేతికందితే అప్పటిదాకా అనుభవించిన వేసవితాపం క్షణంలో చల్లార్చవచ్చు. గ్లాసుపైన గ్లాసు కడుపునిండేంత చల్ల దొరికితే అంతటి మహాభాగ్యం ఉంటుందా. అలాంటి సేవలో కొన్నేళ్లుగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ శెట్టిపాలెం రోడ్డులో వేణుగోపాల ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు కొన సాగుతున్నారు. హిందుస్థాన్ పెట్రోల్‌బంక్‌లో వాహనదారులకు, ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. మొక్కుబడిగా కాకుండా రోజుకు 20కిలోల పెరుగులో జీలకర్ర, అల్లం, పచ్చిమిర్చి, ఉల్లిపాయలు, కొత్తిమీర, పూదీనా కలిపి మజ్జిగ చేసి పెట్రోల్‌బంకులోకి వచ్చిన ప్రతిఒక్కరికీ పంపిణీ చేస్తున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పంపిణీ చేస్తూ అందరి కడుపులను చల్ల బరుస్తున్నారు. ఇందుకోసం అదనంగా ముగ్గురు సిబ్బందిని నియమించారు. ప్రతి వేసవిలోనూ మార్చి నుంచి ఎండలు తగ్గేవరకు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 10ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

సేవా కార్యక్రమంగా భావిస్తున్నా



మనం బతుకుతూ ఇతరులకు కొంత సేవచేయాలి. ఎండల్లో ప్రయాణికులు వడదెబ్బకు గురికాకుండా ఉదయం నుంచి సాయంత్రవరకు వచ్చిన వారికి తాగినంతగా మజ్జిగ పంపిణీ చేస్తున్నాం. దీంతో నాకు చల్ల వెంకటేశ్వర్లు అనే పేరుకూడా వచ్చింది. కరోనా రెండేళ్ల సమయంలో తప్ప పదేళ్లుగా బంక్‌లో మజ్జిగ పంపిణీ చేస్తున్నా. ముగ్గురు అదనపు సిబ్బందిని నియమించి పంపిణీ చేయిస్తున్నాం. రోజుకు రూ.3 వేల వరకు ఖర్చు వస్తుంది. తోటివారికి సేవ చేస్తున్నన్న సంతృప్తి మిగులుతోంది.

దేవులపల్లి వెంకటేశ్వర్లు, పెట్రోల్‌బంక్ నిర్వాహకులు


సమగ్ర విత్తన చట్టంతో

రైతులకు ప్రయోజనం ఉండాలి

సమగ్ర విత్తన చట్టం తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందుకు నిపుణులతో కూడిన ఐదుగురు సభ్యులను కమిటీగా ఏర్పాటు చేసి మరో మూడు నెలలో ముసాయిదాను తయారు చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఈ చట్టం ద్వారా మేలైన నాణ్యతగల విత్తనాల మొలకల స్థితి, రోగనిరోధక శక్తి పరీక్షించడం, నాసిరకం విత్తనాల బారినపడకుండా రైతులను కాపాడుతుంది. నష్టం వాటిల్లితే పరిహారం అందించడం, అంతర్జాతీయ ప్రమాణాలు పాటించడం, బయోటెక్నాలజీ, జీఎంవో విత్తనాలకు సంబంధించిన నిబంధనలు ఒకే విధానంపైకి తేవడానికి ప్రయత్నిస్తోంది.

● ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ

పరిహారం అందేలా చూడాలి



బ్రాండెండ్ కంపెనీల పేరుతో డీలర్లు నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్నారు. కొన్ని మొలకెత్తక పోవడం, మొక్క ఎదగకపోవడం, ఎరువులు, పురుగు మందులు అన్నిరకాల పెట్టుబడి వ్యయం చేసినప్పటికీ పంట దిగుబడి బాగా తగ్గిపోయి రైతులు నష్టపోతున్నారు. విత్తన కంపెనీలపై, లేదా డీలర్లపై అధికారులు మొక్కుబడి చర్యలు చేపడుతున్నారు. రైతుల ప్రయోజనాలు రక్షించే విధంగా విత్తనం చట్టం తేవాలి. .

● అనుముల సుధాకర్‌రెడ్డి రైతు, త్రిపురారం


ధరలపై నియంత్రణ ఉండాలి



విత్తన కంపెనీల గుత్తాధిపత్యం లేకుండా చూడాలి. రైతుల సంప్రదాయ విత్తన హక్కులను సంరక్షించే విధంగా ఉండాలి. రైతులు పండించిన పంట ధరకు, విత్తనాల ధరకు 25 నుంచి 30శాతం వ్యత్యాసం మాత్రమే ఉండేలా చూడాలి. ప్రస్తుతం మార్కెట్లో రైతుల పంట ధర కంటే 80 శాతం అధిక ధరకు వరి విత్తనాలు విక్రయిస్తున్నారు. రైతులు నష్టపోకుండా కాపాడే విధంగా చట్టం రూపొందించాలి.

● దేవిరెడ్డి మల్లారెడ్డి, రైతు, మర్రిగూడెం, మాడ్గులపల్లి మండలం.

రైతులకు ప్రయోజనం చేకూర్చాలి



విత్తన విక్రయ కంపెనీలకే కాకుండా విత్తనోత్పత్తి చేసే రైతులకు ప్రయోజనం చేకూరేలా చూడాలి. తమ క్షేత్రాల్లో ప్రయోగాత్మకంగా విత్తనోత్పత్తికి సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ పై ఎరువులు, క్రిమిసంహారక మందులు పంపిణీ చేసేలా చూడాలి. రాష్ట్రాన్ని సీడ్ బౌల్‌గా తయారుచేసే క్రమంలో సీడ్స్ పండించే రైతులకు ఆధునిక యంత్రాలను సరఫరా చేయాలి.

● జటోతు లక్ష్మా రైతు, నర్సాపురం, దామరచర్ల మండలం.

కంపెనీలకు ప్రయోజనం చేకూర్చేలా ఉండొద్దు



రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. మార్కెట్‌లోకి నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నప్పటికీ అరికట్టలేక పోతున్నారు. అధిక ధరలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఏ ప్రభుత్వమైనా చట్టాలు చేసినంత మాత్రాన ప్రయోజనం లేదు. వాటిని పటిష్టంగా అమలు చేసినప్పుడే రైతులకు ఉపయోగం. సహకార సంఘాల ద్వారా సబ్సిడీపై విత్తనాలు అందజేయాలి.

● వీరేపల్లి వెంకటేశ్వర్లు , రైతుసంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు.

గుట్ట కల్యాణ కట్టలో హైడ్రామా

● గుండ్లపల్లి, యాదగిరిపల్లి నాయీబ్రాహ్మణుల మధ్య వాగ్వాదం ● పోలీసులు, అధికారుల జోక్యంతో సర్దుమణిగిన వివాదం ● హైకోర్టు ఉత్తర్వులు అమలు



కల్యాణకట్టలో అధికారులతో మాట్లాడుతున్న యాదగిరిపల్లి నాయీబ్రహ్మణుల సంఘం నాయకులు

యాదగిరిగుట్ట రూరల్, ఏప్రిల్ 23, (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి కల్యాణకట్టలో విధుల నిర్వహణ విషయమై కల్యాణ కట్టలో బుధవారం హైడ్రామా నడిచింది. యాదగిరిగుట్ట మండలంలోని గుండ్లపల్లి, యాదగిరిపల్లి నాయీబ్రాహ్మణుల వాగ్వాదం, అడ్డగింతలతో ఉద్రిక్తత నెలకొంది. హైకోర్టు ఆదేశం మేరకు దేవస్థానం ఈవో భాస్కర్‌రావు గుండ్లపల్లి గ్రామానికి చెందిన 20మంది నాయీ బ్రాహ్మణుల కల్యాణకట్టలో విధులు నిర్వహించడానికి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో వారు ఉదయం ఆరు గంటలకు కల్యాణకట్టలోకి వెళ్లడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న యాదగిరిపల్లికి చెందిన నాయీ బ్రాహ్మణుల వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో రెండు గ్రామాల నాయీబ్రాహ్మణుల మధ్య తీవ్ర వాగ్వాదం, అరుపులు కేకలతో గందరగోళంగా మారింది. గుండ్లపల్లి గ్రామానికి చెందిన నాయీ బ్రహ్మణులను కల్యాణకట్టలో విధులు నిర్వహించడానికి ఐదు నెలల క్రితం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయగా, బుధవారం వారికి విధుల్లో చేరడానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కళ్యాణకట్టకు వెళ్లాలని ఏఈవోలు గజ్వేల్ రఘు, రమేష్, దూశెట్టి కృష్ణను ఈవో భాస్కర్‌రావు ఆదేశించడంతో అక్కడికి చేరుకున్నారు. ఆగ్రహంతో ఉన్న యాదగిరిపల్లి నాయీ బ్రహ్మణులు గుండ్లపల్లి గ్రామానికి చెందిన 20మంది నాయీ బ్రహ్మణులకు ఎలా ఆదేశాలు ఇచ్చారని ప్రశ్నించారు. వారిని విధుల్లోకి రానివ్వబోమని ఆందోళనకు దిగారు. కోర్టు ఉత్తర్వులు అమలు చేయాల్సిందేనని, లేనిపక్షంలో చర్యలు తప్పవని అధికారులు నచ్చజెప్పారు. అయినా ససేమిరా అన్నారు. ఉదయం 6గంటల నుంచి 9గంటల పాటు వాగ్వాదం జరిగింది. అధికారులు పోలీసుల సహకారంతో గుండ్లపల్లి గ్రామానికి చెందిన నాయీ బ్రహ్మణులను కల్యాణకట్టలోకి తీసుకెళ్లడంతో వివాదం సర్దుమణిగింది.

అధికారులు మా కుటుంబాలకు అన్యాయం చేశారు



వేతనాలు లేకుండా కేవలం కమీషన్‌తో 96 మంది విధులు నిర్వహిస్తున్న మాకు మరో 20మందిని నూతనంగా చేర్చి అధికారులు అన్యాయం చేశారు. మా సంఘానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒక్క రోజులోనే ఆర్డర్ తయారు చేసి మా కుటుంబాలు వీధిన పడేశారు. ఇప్పటికే భక్తులు సరిగ్గారాకపోవడంతో నెలకు రూ.9వేల నుంచి కేవలం రూ.15వేల వరకు మాత్రమే ఆదాయం వస్తుంది. అధికారులు మరోసారి ఆలోచించాలి.

జానకిరాములు, యాదగిరిపల్లి నాయీ బ్రహ్మణ సంఘం నాయకుడు

హైకోర్టు ఉత్తర్వులు అమలు చేశాం



స్వామివారి కల్యాణకట్టలో విధులు నిర్వహించడానికి హైకోర్టు ఉత్తర్వు మేరకు గుండ్లపల్లి నాయీ బ్రహ్మణులు విధులు నిర్వహించడానికి ఆదేశాలు జారీ చేశా. గతంలో 96మంది విధులు నిర్వహించేవారు. ప్రస్తుతం 116 మంది అవుతారు. గతంలో కొంతమంది విధులు నిర్వహించకున్న అందరికీ కమీషన్ వచ్చేది. ఈ నెల 24నుంచి కల్యాణకట్టలో విధులు నిర్వహించిన వారికే కమీషన్ వర్తిస్తుంది.

భాస్కర్‌రావు, యాదగిరిగుట్ట దేవస్థాన ఈవో

ఫలించిన 50 సంవత్సరాల పోరాటం



యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులు మొక్కులు తీర్చుకునే కల్యాణ కట్టలో తమకు అవకాశం కల్పించాలని యాదగిరిగుట్ట మునిసిపాలిటీ పరిధిలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన నాయీ బ్రహ్మణుల 50 సంవత్సరాల పోరాటం నెరవేరింది. ఆలయం యాదగిరిపల్లి, గుండ్లపల్లి గ్రామాల రెవెన్యూ పరిధిలో ఉండగా తమకే హక్కు ఉందని కల్యాణకట్టలో ఇతర గ్రామాలకు చెందిన వారు ఎవరూ పని చేయొద్దని, కేవలం యాదగిరిపల్లికి చెందిన నాయీ బ్రహ్మణులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. కల్యాణకట్టలో తమ కుటుంబాలకు అవకాశం కల్పించాలని గుండ్లపల్లి గ్రామానికి చెందిన నాయీబ్రహ్మణులు కొన్ని సంవత్సరాల నుంచి నాయీ బ్రహ్మణుల సంఘం నాయకులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. వైటీడీఏ అభివృద్ధిలో భాగంగా గత ప్రభుత్వం గుట్ట మెయిన్‌రోడ్డు వెంట ఉన్న దుకాణాలు తొలగించింది. దీంతో గుండ్లపల్లి గ్రామానికి చెందిన క్షవర దుకాణదారులు దుకాణాలు కోల్పోయారు. కల్యాణకట్టలో అవకాశం పొందడానికి 2023 జూలై 10వ తేదీన కోర్టును ఆశ్రయించారు. దీంతో 2024న సెప్టెంబరు 10వ తేదీన గుండ్లపల్లి వారికి కల్యాణకట్టలో అవకాశం కల్పించాలని కోర్టు దేవస్థానం అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

పోరాడి అవకాశం దక్కించుకున్నాం



యాదగిరిగుట్ట దేవస్థానం కల్యాణకట్టలో గుండ్లపల్లి నాయీబ్రహ్మణులు విధులు నిర్వహించడానికి పోరాడి అవకాశం దక్కించుకున్నాం. మా తల్లిదండ్రుల కల నేటితో నెరేరింది. కోర్టు ఉత్తర్వులు అమలు చేసి 20 కుటుంబాలకు కల్యాణ కట్టలో అవకాశం కల్పించిన ఈవోకు కృతజ్ఞతలు.

● జంపాల రాజు, గుండ్లపల్లి నాయీసంఘం నాయకుడు.

తల్లీకూమార్తెల మృతిపై వీడని మిస్టరీ

● హత్యా.. ఆత్మహత్యా తేల్చడంలో జాప్యం ● పదిరోజులు గడిచినా కొలిక్కిరాని కేసు



రాజేశ్వరి, వేదసాయిశ్రీ (ఫైల్)

మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం హౌసింగ్‌బోర్డు కాలనీలో ఈనెల 12వ తేదీన వెలుగుచూసిన తల్లీకుమార్తెల అనుమానాస్పద మృతిపై నేటికీ సందిగ్ధత కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడుజిల్లా గన్నవరం గ్రామానికి చెందిన గుర్రం సీతారాంరెడ్డి మాచర్లకు చెందిన మేనకోడలు రాజేశ్వరిని 2008లో వివాహం చేసుకున్నాడు. ఆగ్రోకెమికల్స్ సంస్థలో జిల్లా సేల్స్ మేనేజర్ పనిచేస్తున్న సీతారాంరెడ్డి 15 ఏళ్లుగా మిర్యాలగూడలో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. సీతారాంరెడ్డి, రాజేశ్వరి దంపతులకు వేదశ్రీ(15), వేదసాయిశ్రీ(13) కుమార్తెలున్నారు. కంపెనీ వార్షిక బడ్జెట్ ఆడిట్ సమావేశంలో భాగంగా ఈ నెల 10న సీతారాంరెడ్డి హైదరాబాద్‌కు వెళ్లాడు. రెండురోజులు కంపెనీ పనిమీద అక్కడే ఉండి శనివారం తిరుగుప్రయాణమై సాయంత్రానికి ఇంటికి చేరుకున్నాడు. అప్పటికే తనభార్య రాజేశ్వరి విగతజీవిగా మారి ఉరితాడుకు వేలాడుతోంది. మరో గదిలో గొంతుపై కత్తిగాయమై రక్తపు మడుగులో చిన్న కుమార్తె వేదసాయిశ్రీ(13)మృతదేహం పడిఉంది. పెద్ద కుమార్తె వేదశ్రీ ఇంట్లోనే ఉన్నప్పటికీ ఏం జరిగిందో.. ఎలా జరిగిందో.. తెల్పి చెప్పని పరిస్థితి. అప్పటివరకు సంతోషమైన జీవనం సాగుతున్న ఆ కుటుంబం ఒక్కసారిగా విషాదాంతంలో మునిగింది.

మృతదేహాలపై కత్తి గాయాలు

రాజేశ్వరి(34), వేదసాయిశ్రీ(13) మృతదేహాలపై కత్తి గాయాలను పోలీసులు గుర్తించారు. రాజేశ్వరి ఎడమచేతి మణికట్టు, కుడి కాలు పాదం వద్ద కత్తిగాయాలు కనిపించగా, వేదసాయిశ్రీ గొంతును పదునైన కత్తితో కోసినట్లు ఉంది. వేదసాయిశ్రీ బతికుండగానే గొంతు కోసి ఉంటే ఇంట్లోని బెడ్‌రూం నిండా రక్తం మరకలు కనిపించాలి కానీ మృతదేహం వద్ద కొంతమేరకే రక్తం పేరుకపోయి ఉండడం పలు అనుమానాలను రేకెత్తిస్తోంది. వేదసాయిశ్రీ నిద్రలోకి జారుకున్నాక ఊపిరా డకుండా చేసి హతమార్చి తర్వాత కత్తితో గొంతుకోసి ఉండవచ్చన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. తల్లి రాజేశ్వరి చేతి, కాలి భాగంలో కత్తిగాయాలు ఉండగానే ఉరివేసుకొని మృతిచెందినట్లుగా భావిస్తున్నప్పటికీ రక్తమోడుతున్న చేతితో ఉరితాడు బిగుంచుకునే సందర్భంలో మంచంపై రక్తపు మరకలు అంతగా కనిపించలేదని స్థానికులు, బంధువులు సందేహపడ్డారు.

ఫోరెన్సిక్ నివేదికే ఆధారమా..?

ఈ కేసును ఛేదించేందుకు పోలీస్ బృందాలు రంగంలోకి దిగాయి. డీఎస్పీ రాజశేఖర్‌రాజు పర్యవేక్షణలో క్లూస్‌టీంతోపాటు మూడు పోలీస్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విచారణ వేగవంతం చేశారు. ఒక బృందం ఏపీ రాష్ట్రంలోని రొంపిచర్ల, జమ్మలమడుగు, కుంబంపాడు, దాచేపల్లితోపాటు నల్లగొండజిల్లా నకిరేకల్‌లో పర్యటించి బంధువులను ఆరాతీసింది. మరో బృందం సంఘటన జరిగిన ఇంటి పరిసరాల్లోని సీసీ కెమెరాల పరిశీలన, సెల్‌ఫోన్ సిగ్నల్స్‌పై కూపీ లాగింది. మూడో బృందం ఇంట్లో తనిఖీ చేసి శవపరీక్షకు సిద్ధమైంది. ఈ నెల 13న మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తిచేసి బంధువులకు అప్పగించారు. పోలీసులకు ఆధారాలు లభించాయా.. లేదా..? అన్నదానిపై స్పష్టతలేదు. పోస్టుమార్టం ద్వారా సేకరించిన శ్యాంపిల్స్‌ను ఫోరెన్సిక్‌ల్యాబ్‌కు పంపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

యాదగిరిగుట్ట రూరల్, ఏప్రిల్ 23, (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బుధవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందారు. యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రానికి చెందిన మొరిగిడి శెట్టయ్య(58) మొరిగాడి పరుశరాములు(57) వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి మండలంలోని బాహంపేట స్టేజీవద్ద ఆలేరు వైపు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా అదే వైపు వెళ్తున్న కారు డ్రైవర్ రమేష్ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. శెట్టయ్య కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ. ఉదయ్‌కుమార్ తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని..

తిప్పర్తి: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలో బుధవారం తెల్లవారుజామున జరిగింది. జిల్లా నల్లగొండ మండలంలోని నర్సింగ్‌భట్ల గ్రామానికి చెందిన కుంభం రవికుమార్(26), బడుపుల సాయిరాం డెకరేషన్ వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి వరకు నల్లగొండ పట్టణంలోని ఓ ఫంక్షన్ వద్ద డెకరేషన్ పనులు పూర్తి అవగానే అర్ధరాత్రి ఆకలిగా ఉందని తిప్పర్తి మండల శివారులోని దాబాల వద్దకు ద్విచక్ర వాహనంపై వచ్చారు. దాబాలు మూసి ఉండడంతో తిరిగి తిప్పర్తి నుంచి నల్లగొండకు వెళ్లాలని నిర్ణయించుకున్న వారు చిన్నాయిగూడెం గ్రామ శివారులోకి రాగానే బైక్ అదుపుతప్పి ఇద్దరు రోడ్డుపై పడిపోయారు. రోడ్డుకు అవతలి వైపున పడిపోయిన రవికుమార్ లేచేలోపే నల్లగొండ నుంచి మిర్యాలగూడెం వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం రవికుమార్‌ను ఢీకొంది. దీంతో అక్కడికక్కడే మృతిచెందాడు. బడుపుల సాయిరామ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సాయిరామ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి. సాయి ప్రశాంత్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

చిట్యాల: నల్లగొండ జిల్లా చిట్యాలలో జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలయ్యాయి. యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలంలలోని ఉత్తటూరు గ్రామానికి చెందిన దాసరి యోగేంద్ర చిట్యాలలో జాతీయ రహదారిపై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ వద్ద నిర్మాణ పనులు చేస్తుంటాడు. నార్కట్‌పల్లి నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న టాటా ఏస్ వాహనం ఢీకొట్టింది. ఈ సంఘటనలో గాయపడిన యోగిని చికిత్స నిమిత్తం నల్లగొండ ఆసుపత్రికి తరలించారు.

ఇసుక లారీ పట్టివేత

కోదాడ రూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : ఇసుక అక్రమంగా తరలిస్తున్న లారీని సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని రామాపురంలో పోలీసులు బుధవారం పట్టుకున్నారు. రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... లారీ డ్రైవర్ షేక్ మహబూబ్ సుభాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నందిగామ వాగు నుంచి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా, మండల పరిధిలోని రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద పట్టుకున్నారు. లారీ డ్రైవర్, ఓనర్ షేక్ అన్వర్ పాషాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వడదెబ్బతో వ్యక్తి మృతి



కోటయ్య(ఫైల్)

చిలుకూరు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : వడదెబ్బతో వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో బుధవారం జరిగింది. బంధువులు తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన కొడారు కోటయ్య(62) రోజువారీగా మంగళవారం ఉపాధి హామీ పనికి వెళ్లాడు. ఎండ తీవ్రంగా ఉండడంతో పనికి వెళ్లి వచ్చిన తర్వాత నీరసంగా ఉందని చెప్పాడు. అస్వస్థతకు గురైన కోటయ్య చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కోటయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ధాన్యం లోడు ట్రాక్టర్ బోల్తా



బోల్తా పడిన ధాన్యం లోడు ట్రాక్టర్

తిప్పర్తి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో బుధవారం జరిగింది. మండల పరిధిలోని బుసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మాతంగి సైదులు వరి ధాన్యం లోడ్‌తో మిర్యాలగూడెం మిల్లుకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో సర్వారం రోడ్డు నుంచి మిర్యాలగూడెం ప్రధాన హైవేపైకి వెళ్లే రోడ్డు ఎత్తుగా ఉంటుంది. ట్రాక్టర్ లోడ్‌తో ఉండడంతో ఎత్తైన రోడ్డు ఎక్కలేక ఒక్కసారిగా ట్రాక్టర్ అదుపుతప్పి ట్రాక్టర్ ట్రాలీ వెనక్కి వెళ్లింది. దీంతో డ్రైవింగ్ సీట్‌లో ఉన్న డ్రైవర్ సైదులు వెంటనే పక్కకు దూకాడు. వెనక్కి వెళ్లిన ట్రాక్టర్ ట్రాలీ గోడకు తాకడంతో ట్రాలి పడిపోయి ఇంజన్ ఆగిపోయింది. అద్దంకి - నార్కట్‌పల్లి ప్రధాన హైవే విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డు సుమారు 10ఫీట్ల మేర ఎత్తు పెరిగింది. దీంతో సర్వారం దారి నుంచి వచ్చే లోడ్ వాహనాలు రోడ్డు ఎక్కే క్రమంలో ప్రమాదానికి గురవుతున్నాయని స్థానికులు తెలిపారు. ప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు విషయాన్ని గమనించి మరికొంత దూరం మట్టిని పోసి రోడ్డు ఎత్తు తగ్గించి ప్రమాదాల నుంచి కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

తాటిచెట్టు మీద పడి..



గుగులోతు శ్రీను మృతదేహం

గరిడేపల్లి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): తాటిచెట్టు మీద పడి వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని శీత్లాతండాలో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం శీత్లాతండ గ్రామానికి చెందిన గుగులోతు శ్రీను(52) చెట్లు కొడుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో బుధవారం శీత్లాతండా గ్రామంలోని పొలాల వద్ద ఉన్న తాటిచెట్లను కోస్తుండగా తాటిచెట్టు తెగి పక్కన ఉన్న మరో తాటి చెట్టుపై పడి, తిరిగి వచ్చి గుగులోతు శ్రీనుపై పడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. శ్రీనుకు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. ఈ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

కాంగ్రెస్‌లో సంస్థాగత సందడి

(5వ పేజీ తరువాయి)

పరిశీలకులను నియమించి, వారికి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఈ నెల 25 నుంచి మే 20వర కు అన్ని స్థాయిల్లో సమావేశాలు నిర్వహించి ఈ పదవులకు నాయకుల ఎంపిక పూర్తిచేయాలని నిర్ణయించారు. మండల అధ్యక్ష పదవికి ఐదుగురు చొప్పున అభ్యర్థులను సిఫార్సు చేయాలని, బ్లాక్, డీసీసీ అధ్యక్ష పదవులకు ముగ్గురు చొప్పున పేర్లను సూచించాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేలు, గత ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు, ఏఐసీసీ సభ్యులు, పీసీసీ సభ్యులు, ఇతర పార్టీ డెలిగేట్స్‌తో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకుల విస్తృతాభిప్రాయాలను పరిశీలకులు సేకరించి జాబితాలను వడపోస్తారు. చివరికి పీసీసీకి నివేదిస్తారని, సామాజిక సమీకరణలు, నాయకుల సమర్థత, సీనియార్టీ, నియోజకవర్గాలు, ఆయా బ్లాక్, జిల్లాల్లో పరిస్థితులు, పార్టీ బలోపేతానికి ఉన్న అవకాశాలను దృష్టిలో ఉంచుకొని పదవుల పంపకాలు ఉంటాయని బుధవారం సమావేశంలో పాల్గొన్న పార్టీ నేతలు పేర్కొన్నారు. తాజాగా, ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లాస్థాయి సమావేశాలు నిర్వహిస్తారు. మే 4 నుంచి 19 వరకు బ్లాక్, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమావేశాలు, మే 13 నుంచి 20 వరకు మండల స్థాయి సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. మండలస్థాయి మొదలు పీసీసీ కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షుల వరకు నియామకాలకు సిఫార్సులు తీసుకోవాలని నిర్ణయించారు.

తమ్ముడి దగ్గరికి వెళతా

● తమ్ముడి మృతితో కలత చెంది అన్న ఆత్మహత్య



భువనగిరి టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): తమ్ముడి మరణంతో కలతచెందిన అన్న ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన బుధవారం భువనగిరిలో జరిగింది. పట్టణ ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం... పోచంపల్లి మండలం పెద్దరావులపల్లి గ్రామానికి చెందిన పర్వతం సాయి మూడు నెలల క్రితం ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో తమ్ముడి మరణంతో కలత చెందిన అన్న పర్వతం కిరణ్ (22) కొంతకాలంగా తమ్ముడు లేకుండా నేను ఉండలేక పోతున్నా.. నేను కూడా తమ్ముడి దగ్గరికి వెళతానని కుటుంబసభ్యులతో చెప్పేవాడు. అతను ఆత్మహత్య చేసుకుంటాడనే భయంతో కుటుంబ సభ్యులు అతడిని ఇంటి నుంచి బయటకి వెళ్లనివ్వడం లేదు. ఈ నెల 22న మంగళవారం రాత్రి ఇంటి నుంచి తప్పించుకొని భువనగిరి పట్టణ శివారులోని నల్లగొండ రోడ్డులోని ఈపీసీ పరిశ్రమ వెంట గల మారుతీ నగర్ సంజనా వెంచర్‌కు అర్ధరాత్రి వచ్చి తన సోదరికి అర్ధరాత్రి 12.40 గంటలకు ఫోన్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు చెప్పాడు. దీంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు వెతకగా సంఘటనా స్థలంలో విగత జీవిగా వేలాడుతూ కనిపించాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఫల రాజుకు కష్టాలు

(5వ పేజీ తరువాయి)



పెట్టినవి అధికంగా ఉండటంతో వాతావరణాన్ని తట్టుకోలేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు, అతి వేగంగా వీచే ఈదురు గాలులకు పిందె దశ నుంచి కాయ సైజ్‌కు వచ్చాక కూడా రాలిపోవడం, వాతావరణంలో మార్పులను సకాలంలో గుర్తించకపోవడం ప్రధాన సమస్యగా రైతులు పేర్కొంటున్నారు. దిగుబడులు లేక పెట్టిన పెట్టుబడులు చేతికి రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ధర లేక

ప్రతి ఏటా దిగుబడులు తగ్గుతు వస్తున్నాయి..అయినా మామిడికి మార్కెట్లో ధరలు పలకడంతో కొంత మేరకు రైతులకు గిట్టుబాటు అయింది.. ప్రస్తుతం మార్కెట్లో మామిడి కాయలు పెద్ద మొత్తంలో రాకపోయినా ధర లేకుండా పోయింది..పోయిన ఏడాది కిలో రూ.150ల వరకు ధర ఉండగా నేడు కాయలు పరిమాణాన్ని అనుసరించి వంద రూపాయలకు కిలోన్నర వరకు మామిడి కాయలు విక్రయిస్తున్నారు.. మామిడి గిరాకీ లేకపోవడంతో ధర పెరగడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. కిలోకు రూ. 30-40 మాత్రమే గిట్టుబాటు కావడంతో మిగులు బాటు ఉండటం లేదని రైతులు చెపుతున్నారు.

ఐదేళ్లుగా మామిడి సాగులో సమస్యలు



మామిడి తోటల్లో ఐదేళ్లుగా దిగుబడులు పడిపోతున్నాయి. వాతావరణంలో సమూల మార్పులు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అధిక ఉష్ణోగ్రతలు, పూత ఆలస్యంగా రావడం, మంచు కురవడంతో తేనె మంచు పురుగు, బూడిద తెగులు ఆశించి పంటకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. చాలా వరకు తెగుళ్లను సకాలంలో గుర్తించి సమగ్ర యాజమాన్య చర్యలు చేపట్టకపోవడం, ముదురు తోటలు అధికంగా ఉండటంతో తెగుళ్లను సమర్థంగా తట్టుకోలేక దిగుబడులపై ప్రభావం పడుతోంది.

నరేష్, ఉద్యానవన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి, సూర్యాపేట జిల్లా

కాయలు చాలా ఆలస్యంగా వచ్చాయి



నాకు మామిడి పండ్లు అంటే చాలా ఇష్టం. వేసవి వచ్చిదంటే చాలు రకరకాల పండ్లు తినే వాడిని. ఏటా మార్చి వచ్చిందంటే కాయలు మార్కెట్లో కనిపించేవి. ఈ సారి కాయ చాలా ఆలస్యంగా ఏప్రిల్ మొదటి వారంలో అరకొరగా వచ్చాయి. కాయ పరిమాణం, నాణ్యతలో చాలా తేడాలు ఉన్నాయి. ధర లేకున్నా, రుచిలో తేడా ఉంది.

● ఏనిక అనిల్‌కుమార్, వినియోగదారుడు, మిర్యాలగూడ

మామిడికి డిమాండ్ లేదు



ఏటా వేసవి మొదలు జూన్ వరకు మామిడి కాయలకు చాలా డిమాండ్ ఉండేది. ఈ సారి మాత్రం ఏప్రిల్‌లో మార్కెట్‌కు కాయలు వచ్చాయి. గత ఏడాది మంచి కాయలకు కిలో రూ.150 వరకు ధర ఉంది. ప్రస్తుతం రూ.100కు కిలోన్నర వరకు విక్రయిస్తున్నాం. అయినా పెద్దగా గిరాకీ లేదు. రైతుల వద్ద నుంచి రూ.40 వరకు కొనుగోలు చేస్తున్నాం. పెద్దగా నాణ్యత ఉండటం లేదు. ఎండలు అధికంగా ఉండటంతో మామిడి వినియోగం కూడా తగ్గింది.

● షకీర్ మహ్మద్, వ్యాపారి, మిర్యాలగూడ

'భూభారతి'పై నేడు అవగాహన సదస్సు

చండూరు, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): భూభారతి చట్టం అమలుపై చండూరు పట్టణ కేంద్రంలో గురువారం మండల స్థాయి అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ దశరథ తెలిపారు. చండూరు పట్టణంలోని భవానీ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించే సదస్సుకు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్సీ సత్యం, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి హాజరుకానున్నట్లు తెలిపారు. మండలంలోని రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నల్లగొండటౌన్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): రోడ్డు విస్తరణ పనులలో భాగంగా గురువారం ఉదయం 7 నుంచి 11 గంటల వరకు బస్టాండ్, రాంనగర్ ఫీడర్ల పరిధిలోని గవర్నమెంట్ ఆస్పత్రి, దారుషఫా కాలనీ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏడీఈ ఎం. వేణుగోపాలాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

వైద్యం సులభం..సమయం ఆదా..



నార్కట్‌పల్లి పీహెచ్‌సీలో ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

- అంతర్జాలంలో చికిత్స, ఔషధాల వివరాలు
- ప్రతీ పీహెచ్‌సీకీ నాలుగు ట్యాబ్‌లు
- ఓపీ, డాక్టర్, ల్యాబ్, ఔషధ విభాగాలకు అందజేత
- డీఎంహెచ్‌వో కార్యాలయానికి అనుసంధానం

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): పారదర్శకమైన సేవల కోసం సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకునే దిశగా వైద్యారోగ్య శాఖ చర్యలు క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మకంగా మొదలయ్యాయి. ప్రతీ వ్యక్తి యొక్క ఆరోగ్య డేటాను నమోదు చేయడం వల్ల వారికి చికిత్స సమయంలో దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఈ విధానాన్ని అమలు చేసేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను ఆన్‌లైన్ చేసే ప్రక్రియను ప్రస్తుతం పీహెచ్‌సీలలో ప్రారంభించారు. తదుపరి ఉపఆరోగ్య కేంద్రాలకూ విస్తరించనున్నారు. ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులు వారికి ఉన్న ఆరోగ్య సమస్య, రక్త, మూత్ర నమూనాల సేకరణ, ఇచ్చిన ఔషధాల వివరాలను వారికి అందజేసిన ట్యాబ్‌ల్లో నిక్షిప్తం చేస్తున్నారు. ట్యాబ్‌లల్లో నమోదు చేసిన ఈ సమాచారం జిల్లా కేంద్రంలోని వైద్యారోగ్య శాఖకూ అనుసంధానించారు. డాక్టర్, ల్యాబ్, ఓపీ, ఔషధాల పంపిణీ సిబ్బందికి ఇలా ప్రతీ పీహెచ్‌సీలో కనీసం నాలుగుకు తగ్గకుండా ట్యాబ్‌లను అందజేశారు. ఆసుపత్రికి వచ్చే రోగికి తొలుత అవుట్ పేషెంట్‌గా నమోదు చేస్తున్నారు. ఇందులో పేరు, ఊరు, ఆధార్ నెంబర్‌ను జోడిస్తున్నారు. తర్వాత డాక్టర్ వద్దకు వెళ్లినప్పుడు రోగి వివరాలను ఆధార్, చిరునామాతో పాటు ఉన్న ఆరోగ్య సమస్యలను నమోదు చేస్తున్నారు. ఒకవేళ అతనికి ఆరోగ్య సమస్యలకేమైనా రక్త, మల, మూత్ర నమూనాల పరిశీలన అవసరమైతే ట్యాబ్‌లో నమోదు చేస్తున్నారు. ల్యాబ్‌లో కూడా రోగి రక్త, మల, మూత్ర నమూనాలకు సంబంధించిన వివరాలనూ వారికి అందజేసిన ట్యాబులల్లో నిక్షిప్తం చేస్తున్నారు. చివరకు ఔషధాలను ఇచ్చే సిబ్బంది వద్ద కూడా ట్యాబ్ లో పూర్తి వివరాలను నమోదు చేస్తున్నారు. ఏ రకమైన ఔషధం, ఎన్ని ఇస్తున్నారో పేర్కొంటున్నారు. ఇలా వివరాలు నమోదు చేయడం ద్వారా ఆరోగ్య కేంద్రం ద్వారా పారదర్శకమైన సేవలు రోగులకు అందుతాయనేది ప్రభుత్వ ఉద్దేశం. కాగా ప్రస్తుతం పీహెచ్‌సీలకే అందజేసిన ట్యాబుల ద్వారా వచ్చే ఫలితాలు, ఇబ్బందులను సమీక్షించి ఆన్‌లైన్ సేవల నమోదు ప్రక్రియను గ్రామీణ ప్రాంతాల్లోని సబ్‌సెంటర్‌లకూ విస్తరించనున్నట్లు తెలుస్తోంది. అయితే జిల్లా కేంద్రంలోని ప్రధాన కార్యాలయానికి అనుసంధానించిన కారణంగా నెట్ సౌకర్యం పూర్తిస్థాయిలో అందాల్సి ఉంది. ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేయాలనుకునే ప్రతీ పీహెచ్‌సీలో అంతర్జాలం (నెట్)ను సామర్థ్యాన్ని పెంచాల్సి ఉంది. ఇందుకు వైఫై ఏర్పాటు చేస్తే ఆన్‌లైన్ ప్రక్రియ సేవలను నిరాటంకంగా చేయవచ్చనే సూచన చేస్తున్నారు.

ఆన్‌లైన్‌కు ముందు: ఆన్‌లైన్ ముందు ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రోగికి అవుట్ పేషెంట్ చీటి చేతి తో రాసి ఇచ్చేవారు. ఈ ఓపీ చీటీ తీసుకుని డాక్టర్ వద్దకు వెళితే రోగి సమస్యను తెలుసుకుని తగిన చికిత్స, ఔషధాలను అదే దానిపై రాసి ఇచ్చేవారు. ఆ స్లిప్ తీసుకుని ఫార్మసీ వద్దకు వెళితే మందులు ఇచ్చి రికార్డుల్లో పేరు నమోదు చేసుకు నే విధానం ఉంది.

ఆన్ లైన్ తర్వాత

ఇప్పటికే ఏరియా ఆసుపత్రుల్లో అమల్లో ఉన్న ఈ ఆన్‌లైన్ విధానం పీహెచ్‌సీల్లో కూడా అమలు చేస్తున్నారు. ఈ విధానం ద్వారా రోగికి ఆన్‌లైన్ నమోదులో ఓపీ చీటి ఐడీ నెంబర్ (ప్రింటెడ్) ఇస్తారు. తర్వాత డాక్టర్ వద్దకు వెళ్లిన అనంతరం రోగి ఆధార్ లేదా అబా నెంబర్ ఆధారంగా రోగి గత ఆరోగ్య పరీక్షలు, చికిత్సలు తెలుసుకుని అతని ఆరోగ్య చరిత్రకు తగినట్లుగా వైద్య పరీక్షలు, చికిత్సలు, ఔషధాలను సూచించే అవకాశం ఉంది. ఇదే విధంగా ల్యాబ్, ఫార్మసీల్లోనూ అనుసరించనున్నారు. దీని ద్వారా ప్రతీ రోజూ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగుల సంఖ్య వారికిస్తున్న ఔషధాల అందజేతలో పూర్తి పారదర్శకత ఉండనుంది.

రోగి ఆరోగ్య చరిత్ర పదిలం



హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం (హెచ్ఎంఐఎస్)లో భాగంగా మండల కేంద్రాలు, ప్రధాన గ్రామాల్లో సేవలందిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పీహెచ్‌సీ) ఆన్‌లైన్ నమోదును అందుబాటులోకి తీసుకువస్తున్నాం. ఇప్పటికే ఏరియా ఆసుపత్రుల్లో ఈ విధానం అమల్లో ఉంది. ఈ విధానం అమలు చేయడం ద్వారా పీహెచ్‌సీల్లో సేవలు పాదర్శకంగా అందడంతో పాటు రోగి యొక్క ఆరోగ్య చరిత్ర రికార్డవుతుంది. ఫలితంగా అతనికి చేయాల్సిన వైద్యపరీక్షలు, ఇవ్వాల్సిన చికిత్సలపై వైద్యులకో అవగాహన వచ్చి వైద్యం సులభతరమవడంతో పాటు సమయమూ ఆదా కానుంది. ఇందుకు గాను ప్రతీ పీహెచ్‌సీకి ఇప్పటికే ట్యాబ్‌లను అందజేశాం. రాబోయే రోజుల్లో పీహెచ్‌సీలకు డెస్క్‌టాప్‌లను కూడా అందజేసి ప్రింట్‌లను ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ఐతే రోగియొక్క వివరాల నమోదు తిరిగి పరిశీలించేందుకు ఆధార్ కార్డు లేక అబా కార్డులో ఏది ప్రామాణికం చేస్తారో ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

\- వేణుగోపాల్‌రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో

ఆన్‌లైన్ విధానం మంచిదే



పీహెచ్‌సీల్లో ఆన్‌లైన్ విధానం అమలు చేయడం మంచిదే. ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్తే అక్కడ రోగికి ఓపీ ఐడీ నెంబర్ ఇస్తున్నారు. తిరిగి ఏ రెండు మూడు నెలలకో వైద్యుని వద్దకు వెళితే అక్కడ ఓపీ ఐడీ నెంబర్ ద్వారా ఇచ్చిన వైద్య చికిత్స సమాచారం ఉంటున్నట్లుగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో కూడా ఈ విధానం అమలు తేవడం స్వాగతించాల్సిందే. దీంతో పాటు ఆరోగ్య కేంద్రం ద్వారా సేవల విషయంలో దుర్వినియోగానికి అవకాశం ఉండదు.

\- చిరబోయిన రాజు, అక్కెనపల్లి

ఇంటర్‌లో లిటిల్‌ఫ్లవర్ విద్యార్థినుల ప్రతిభ



పల్లవి



శరణ్‌రోజా



అశ్విత



నజియా

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణంలోని లిటిల్‌ఫ్లవర్ జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను జి. పల్లవి 990, డి. ధనలక్ష్మి, ఎస్. వినిత 985, జె. సిరి 983 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో వి. శరన్‌రోజా 993, కె. మహేశ్వరి 989, వి. స్మైలిరెడ్డి 987, జె. వైష్ణవి 986 మార్కులు సాధించారు. సీఈసి విభాగంలో ఎ.చైతన్య 905, ఉరఫ్‌బేగం 895, జి.అక్షయ 867, మహ్మద్ బరెరస్నీసా 832 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను ఎస్.అశ్విత 462, కె. మనోజ్ఞ 458, బి. స్పందనాచెర్రి 455, బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను ఎస్‌కె. నజీయా అంజూం 422, వి.తేజస్వి 420, కె.కీర్తన 412, సీఈసీ విభాగంలో 500 మార్కులకు గాను ఎం.అభిసారిక 487, కె.శ్రీహర్షిత 453, ఈషామరియం 430 మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ వసంత, అధ్యాపక బృందం అభినందించారు.

విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ

చిట్యాలరూరల్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): వార్షిక పరీక్షలు ముగిసినందున పాఠశాల ముగింపు రోజున బుధవారం చిట్యాల మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు సంబంధించిన వార్షిక పరీక్షల ఫలితాల ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. అందులో భాగంగా గుండ్రాంపల్లి పెద్దకాపర్తి, జడ్పీహెచ్ఎస్‌లలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, లుకేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పోగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విద్యపై దృష్టి సారించాలని, విద్యతోనే భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని అన్నారు. ప్రతి విద్యార్థి సత్ఫలితాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇళ్లు ఇవ్వడంలో నిర్లక్ష్యం : సీపీఎం



రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు ఎండీ సలీం

నల్లగొండరూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పేదలకు గూడు కావాలని అనేక మార్లు మొరపెట్టుకున్నా పేదలకు డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వడంలో మంత్రి కోమటిరెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ సలీం అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు అర్హులైన వారికి ప్రొసిడింగ్‌లు ఇవ్వాలని డబుల్ బెడ్ రూమ్ సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారం మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గంలో పేదలకు ఎక్కడ కూడా గుంట జాగా ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ కేంద్రంలో నిర్మించిన ఇళ్లకు లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి దండంపెల్లి సత్తయ్య, నాయకులు రవీందర్, అరుణకుమారి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత తైక్వాండో వేసవి శిక్షణ

నల్లగొండ స్పోర్ట్స్ ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): జిల్లా యువజన క్రీడలు, ది తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ నలగొండ జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ నుంచి ఉచిత టైక్వాండో వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు టైక్వాండో కోచ్ అంబటి ప్రణీత్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియం మైదానంలో నెల రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణ శిబిరానికి పట్టణ యువకులు, బాల, బాలికలు సద్వినియోగం చేసుకోవాలని, ఆటలో ప్రావీణ్యం పొందాలని కోరారు. వివరాలకు 7671062141 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఆర్థిక సహాయం అందజేత

నల్లగొండ కల్చరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పానగల్ ఛాయా సోమేశ్వరాలయంలో తోటమాలిగా పనిచేసే నారాయణయాదవ్ కుమార్తె వివాహానికి రుద్రసేన ఆధ్వర్యంలో రూ.25వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కుటుంబసభ్యులకు నగదు అందజేశారు. కార్యక్రమంలో రుద్రసేన సభ్యులు గంట్ల అనంతరెడ్డి, శ్రీనివాస్‌శర్మ, గుండెగోని సోమశేఖర్‌గౌడ్, నేముల వెంకటేశ్వర్లు, కాసర్ల శేఖర్‌రెడ్డి, హరిబాబు, రవి పాల్గొన్నారు.

పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): కాశ్మీర్‌లో పహల్గాంలో యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా నాయకుడు ఎండీ సలీం బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని సీపీఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని, మృతులకు సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులు శీఘ్రంగా కోలుకుకోవాలని ఆకాంక్షించారు. దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం సమయాన్ని వృథా చేయకుండా జమ్ముకాశ్మీర్ ప్రజల సమస్యలకు రాజకీయ పరిష్కారం చూపాలని, కాశ్మీర్‌లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు.

చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు

కనగల్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని దర్వేశిపురం ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి అన్నారు. పుట్టి పెరిగిన ప్రాంతానికి తన వంతుగా ఎంతో కొంత సేవ చేయాలన్న తలంపుతో మంచినీళ్లబావి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ (యూఎస్ఏ) చీరేటి పురుషోత్తంరెడ్డి - శాలిని దంపతులు చర్ల గౌరారం గ్రామ ప్రాథమిక పాఠశాలను అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారు. యూఎస్ఏలో ఉన్న పురుషోత్తంరెడ్డి సూచనల మేరకు ఆయన తండ్రి వెంకట్‌రెడ్డి పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి విద్యార్థుల్లో క్లాస్ ఫస్ట్ వచ్చిన వారికి రూ.3వే నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. అదేవిధంగా పాఠశాలకు రూ.10 వేల విలువైన మైక్ సెట్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు పాఠశాలలోనే రూపుదిద్దుకుంటుదన్నారు. కార్యక్రమంలో ఆర్పీఏ సభ్యుడు రాజురెడ్డి, మాజీ సర్పంచ్ వెంకన్న, హెచ్ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీరాములు, సాయికుమార్, టీచర్లు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

మునుగోడు, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): బాలింతలు, గర్భిణులు, పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని ఎంపీడీవో శాంతికుమారి, సీడీపీవో లావణ్యకుమారి, ఏసీడీపీవో వెంకటమ్మ అన్నారు. మునుగోడు మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం నిర్వహించిన గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాశన, అక్షరభ్యాస కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలని, అంగన్‌వాడీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడీ సేవలను అభినందిస్తూ ప్రోత్సాహకాలను అందించిన పాల్వాయి వినోద రాంరెడ్డిని పలువురు శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆరోగ్య పర్యవేక్షకురాలు శివేష, అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు లక్ష్మి, ధనమ్మ, పారిజాత, వినోద, విక్టోరియా, పద్మ, అనిత, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

● ఎమ్మెల్యే వేముల వీరేశం



కట్టంగూరులో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూరు, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కట్టంగూరులోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బుధవారం ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణానికి జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతీ గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞానప్రకాశ్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, నాయకులు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహా, రెడ్డిపల్లి సాగర్, కొండ లింగస్వామి, నంద్యా ల వెంకట్‌రెడ్డి, ఎడ్ల పెద్దరాములు, ముత్యాల వెంకన్న, మిట్టపల్లి శివ, మర్రి రాజు, శేఖర్, స్వామి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత

● ఎంపీ కిరణ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే సామేలు
● వైభవంగా రాజగోపుర ప్రతిష్ఠ



శిఖర గోపురాలను ఆలయానికి తీసుకువస్తున్న ఎమ్మెల్యే సామేలు

శాలిగౌరారం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): భక్తిభావంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శాలిగౌరారం మండలం వల్లాలలోని పార్వతీ శంభులింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం నిర్వహించిన రాజగోపుర శిఖర ప్రతిష్ఠ కార్యక్రమానికి వారు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మూడురోజులుగా రాజగోపుర కలశ ప్రతిష్ఠ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ వల్లాల శివాలయానికి ఎంతో ప్రత్యేకత ఉందని, ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ప్రతిష్ఠ యాజ్ఞికులు కొడగడప హరిప్రసాద్ శర్మ, ఆలయ ధర్మకర్త గార్లపాటి శ్రీనివాస్‌రెడ్డి,కోమలి దంపతులు, పురోహితులు వావిలాల వేణునాథశర్మ, రామలింగయ్యశర్మ, పణికుమార్‌శర్మ ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, నాయకులు, గ్రామస్థులు నూక కిరణ్‌కుమార్‌యాదవ్, కన్మంతరెడ్డి కేశవరెడ్డి, ఇంతియాజ్ అహ్మద్, భూపతి వెంకన్న, వెంకటేశ్వర్లు, కొనరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, సుధాకర్, మాదగోని కవితరామలింగయ్య, ధనుంజయ్ పాల్గొన్నారు.

ఉగ్రవాదాన్ని సమూలంగా రూపుమాపాలి



నల్లగొండలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నల్లగొండటౌన్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): ఉగ్రవాదాన్ని సమూలంగా రూపుమాపాలని ఏబీవీపీ నగర సంయుక్త కార్యదర్శి సిలివేరు శివ డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో బుధవారం ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులే లక్ష్యంగా జమ్మూకాశ్మీర్‌లో టెర్రరిస్టులు ఆర్మీ యూనిఫాంలో వచ్చి మతం అడుగుతూ కాల్పులు జరిపి అతి కిరాతకంగా చం పేయడం ఎంతో బాధాకరమన్నారు. ప్రశాంతంగా మారిన కాశ్మీర్‌లో ఉగ్రవాదులు చొరబడి 27మందికి పైగా ప్రాణాలు తీశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కేంద్రప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఎల్లప్పుడూ సెక్యులర్ అని చెప్పుకునే మేధావులు, రాజకీయ నాయకులు ఈ సంఘటనపై ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు పాలకూరి శివ, సంపత్, విగ్నేష్, శంకర్, చందు, అరవింద్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

● చిట్యాల మునిసిపాలిటీలోని పదవ వార్డులో బీజేపీ నాయకుడు చికిలంమెట్ల అశోక్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం

నకిరేకల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నుంచి తుంగతుర్తి నియోజకవర్గానికి వెళ్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు నకిరేకల్‌లో ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం నకిరేకల్ జాతీయ రహదారిపై పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ చెవుగోని రజితశ్రీనివాస్, నాయకులు మట్టిపల్లి వీరేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం తగదు

నాంపల్లి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోళ్ల నిర్లక్ష్యం తగదని సీపీఐ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. మండలంలోని చిట్టెంపహాడ్‌లో ఉన్న సన్నధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినా కొనుగోళ్లు చేపట్టడం లేదని అన్నారు. కార్యక్రమంలో రైతులు, నాయకులు వట్టికోటి కొండయ్య, ఏకుల ముత్యాలు, జక్కల జంగమ్మ, నాయిని శేఖర్ రెడ్డి, బొడ్డు నరసింహ, నారపాక నరసింహ, వెంకటయ్య, నరసింహ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీరు సీసాతో అత్తపై దాడి

నకిరేకల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): బీరు సీసాతో ఓ అల్లుడు అత్తపై దాడి చేశాడు. ఈ సంఘటన నకిరేకల్‌లో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. సీఐ రాజశేఖర్ తెలపిన వివరాల ప్రకారం... తాటికల్ రోడ్డులో నివాసం ఉంటున్న బోయిళ్ల జానమ్మకు నలుగురు కుమార్తెలు ఉన్నారు. మొదటి కుమార్తె కృష్ణవేణిని నకిరేకల్‌కు చెందిన చింతమళ్ల రాహుల్‌కు ఇచ్చి వివాహం చేసింది. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో రాహుల్‌పై నల్లగొండ మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంగళవారం మహిళా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి రాత్రి జానమ్మ, ఆమె కుమార్తె, బంధువులు తిరిగి ఇంటికి వచ్చారు. అల్లుడు రాహుల్ అతని స్నేహితుడు పెరుమాళ్ల రవి ఇద్దరు కలిసి జానమ్మ ఇంటికి వెళ్లారు. బీరు సీసాతో ఆమెపై దాడి చేశారు. అనంతరం పగిలిన బీర్ సీసాతో ఆమె పక్కనే ఉన్న జానమ్మ తమ్ముడు ఎడ్ల ప్రకాష్‌ను పగిలిన గొంతు కోశారు. తీవ్రగాయాలైన వారిని చికిత్స కోసం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జానమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజశేఖర్ తెలిపారు.

దొడ్డి కొమరయ్య ఆశయసాధనకు కృషి చేయాలి



దొడ్డి కొమరయ్య చిత్ర దర్శకుడిని సన్మానిస్తున్న బీసీ సంఘం నాయకులు

నల్లగొండటౌన్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): దొడ్డి కొమరయ్య తెలంగాణ తొలిఅమరుడని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొమరయ్య మృతితో పది లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపకానికి కారణమైందని, గ్రామాలో వెట్టి చాకిరీని నిర్మూలించిన ధీరుడని కొనియాడారు. అనంతరం సినిమా చిత్ర దర్శకుడు ఎం.సేనాపతి బీసీ సంఘాల నేతలతో చిత్ర నిర్మాణంపై చర్చించారు. కొమరయ్య మృతితో మూడు వేల గ్రామాలను విముక్తి చేయడమే కాకుండా గ్రామాల్లో మత సామరస్యాన్ని నెలకొల్పినట్లు తెలిపారు. పేదల కోసం ప్రాణాలర్పించిన మహనీయుడిని ఆదర్శంగా తీసుకొని సినిమా తీయాలని సంకల్పంతో ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ రోజులలో అలాంటి మహనీయుల చరిత్ర నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమలో బీసీ సంఘం కోశాధికారి నల్ల సోమమల్లన్న, గౌరవ అధ్యక్షుడు కంది సూర్యనారాయణ, నాయకులు నకిరేకంటి కాశయ్యగౌడ్, పర్వతాలుయాదవ్, యాదవ సంఘం అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్, గోలి విజయ్‌కుమార్, నేలపట్ల రమేష్, నాయిబ్రహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగులపల్లి శ్యాంసుందర్, మునాసు ప్రసన్న, జి.సైదులు, గంగాధర వెంకటేశ్వర్లు, జెల్లా ఆదినారాయణ, సైదులు, శంకర్‌గౌడ్, వి.సైదులు, చెరుకు మల్లికార్జున్, కస్తూరి దామోదర్, పరందాములు పాల్గొన్నారు.

విద్యార్థులకు మిఠాయిల పంపిణీ

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పుట్టపర్తి సత్యసాయి జయంతి సందర్భంగా నార్కట్‌పల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చిట్యాల సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో బుధవారం సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు, పులిహోర ప్రసాదం, చెప్పులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం డీ.భారతి, భజన మండలి సభ్యులు మేడిశెట్టి ఝాన్సీ, చందా నాగలక్ష్మి, జ్యోతి, పద్మజ, జయ, స్పందన, జనమ్మ, ధనమ్మ, చక్రమ్మ, పద్మ, వేణుమాధవ్, భాను, విజయలక్ష్మి, స్వప్న, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల హామీలను అమలుచేయాలి



దివ్యాంగుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న ప్రభాకర్


కట్టంగూరు, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు గోలి ప్రభాకర్ అన్నారు. మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలో బుధవారం ఆయన పర్యటించి గ్రామంలోని దివ్యాంగులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు దివ్యాంగుల తరపున బీజేపీ పోరాటం చేస్తుందని అన్నారు. దివ్యాంగుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఆ దరఖాస్తులను ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు.

వృత్తిదారులను బలోపేతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్

నల్లగొండరూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో చేనేత, వృత్తిదారుల సమస్యలను పరిష్కరించి వృత్తిదారులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ అన్నారు. పట్టణంలోని సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఉపాధి కోల్పోయి చేసిన కష్టానికి తగిన ఆదాయం రావడం లేదన్నారు. ఇటీవల చేనేత, జౌళిశాఖ కమిషనర్ శైలజ రామయ్యను కలిసి చేనేత కార్మికులను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. చేనేత కార్మికులతో పాటు వృత్తి, అనుబంధ కార్మికులందరికీ జియో టాగ్ అమలు చేస్తామని, రుణమాఫీ వెంటనే అమలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. కమిషనర్ వెంటనే కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కందగట్ల గణేష్, కర్నాటి శ్రీరంగం, రాములు పాల్గొన్నారు.



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 66

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.150	230	260
సూర్యాపేట	రూ.165	220	250
నల్లగొండ	రూ.142	206	234

ఉష్ణోగ్రత గరిష్ఠం 40.0 । కనిష్ఠం 25.0



ఫల రాజుకు కష్టాలు

పండ్లలో రారాజు అంటే ఎవరికైనా టక్కున గుర్తొచ్చేది మామిడి కాయ. మెరిసే ఎండలో రకరకాల రంగులతో కనువిందు చేసే మామి డి కాయల కోసమే వేసవి ఎపుడు వస్తుందా అంటూ ఎదురు చూసే వారు ఉన్నారంటే అతియోశక్తి కాదు. మార్కెట్లో ఎన్ని రకాల పండ్లు ఉన్నా మామిడిదే అగ్ర స్థానం. అటువంటి రారాజుకే బండెడు కష్టాలు వచ్చి పడ్డాయి. ప్రతి కూల వాతావర ణం మామిడి సాగుకు ప్రతిబంధకం గా మారింది. నడి వేసవి వచ్చినా మార్కెట్లో మామిడి కాయలు అంతగా కనిపిం చడం లేదు.

- (ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ వ్యవసాయం)

- వేసవి వచ్చినా తగ్గిన మామిడి
- ఐదేళ్లుగా తగ్గుతున్న దిగుబడులు
- ప్రతికూల వాతావరణమే కారణం

రాష్ట్రంలో మొత్తం 3లక్షల ఎకరాలు, ఉమ్మడి జిల్లాలో 24,584 ఎకరాల విస్తీర్ణంలో మామిడి సాగవుతోంది. సూర్యాపేట జిల్లాలో 11,460, యాదాద్రి జిల్లాలో 10,874, నల్ల గొండ జిల్లాలో 2,250 ఎకరాల్లో మామిడి సాగవుతోంది. ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా బంగినపల్లి రకం 95శాతం సాగవుతోంది. దశేరి, హిమాయత్, కేసరి, మల్లిక అనే రకా లను తినడానికి, జ్యూస్ రకాలు, చెరుకుర సాలు, చిన్న, పెద్ద రసాలు, పచ్చళ్లకు జలాల్, నీలం, తెల్లగులాబి రకాలు సాగవుతున్నాయి.


ఈ ఏడాది గడ్డుకాలం

రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ మామిడికి ప్రసిద్ధి. ఈ ప్రాంతంలో పండిన బంగినపల్లి మామిడిని బాద్‌షా అని పిలుస్తారు. ఈ ప్రాంతం నుంచే అధికంగా మామిడి అరబ్ దేశాలకు ఎగుమతి అవుతోంది. ఉమ్మడి జిల్లాలో సైతం బంగినపల్లి అధికంగా సాగవుతోంది. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో దిగుబడులు రాక రైతులు నష్టాలపాలయ్యారు. వేసవిలో సాధారణంగా మార్చి నెల వచ్చిందంటే మామిడి రాక మొదలవుతుంది. ఈ సారి మాత్రం ఏప్రిల్ నెల ముగుస్తున్నా ఆశించిన స్థాయిలో మార్కెట్లో ఈ పండ్లు కనిపించడం లేదు. ఈ ఏడాది మామిడికి గడ్డుకాలంగా నిలిచింది. మామిడిలో జనవరిలో పూత దశకు వస్తుంది. ఈ సారి మాత్రం ఫిబ్రవరిలో పూత వచ్చింది. మార్చి వరకు మంచు కురవడంతో పూత దశలో తేనె మంచు పురుగు, బూడిద తెగులు కాయలకు ఆశించి తీవ్ర నష్టాన్ని కలిగించినట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సాధారణంగా మామిడిలో ఎకరానికి 5-6టన్నులు దిగుబడి వస్తుంది. ఈ ఏడాది 2-3టన్నులకు మించి దిగుబడి రాలేదు. మామిడి యజమాన్యంలో సమస్యలు, నీటి కొరత, తోటలు సుమారు 20 ఏళ్ల క్రితం

- మిగతా 7వ పేజీలో...

హస్తం పార్టీలో పదవుల పందేరానికి రంగం సిద్ధమవుతోంది. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యాచరణలో భాగంగా మండల స్థాయి నుంచి పీసీసీ దాకా కార్యవర్గాలను ఏర్పాటు చేసేందుకు అగ్రనాయకత్వం రూట్‌మ్యాప్‌ను ఖరారు చేసింది. ఈ మేరకు ఈ నెల 25 నుంచి మే 20వరకు సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)



కాంగ్రెస్‌లో సంస్థాగత సందడి

- రేపటి నుంచి మే 20వరకు సమావేశాలు
- 2017 నుంచి పార్టీలో ఉన్నవారికే పదవులని స్పష్టత
- మండల స్థాయి నుంచి డీసీసీ వరకు పదవుల నియామకాలకు కసరత్తు
- నామినేటెడ్ పదవులు మరింత జాప్యమయ్యే అవకాశం

కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యం ఇస్తూనే మహిళలు, యువతకు పదవుల్లో పెద్దపీట వేయాలని అధిష్ఠానం సూత్రప్రాయంగా నిర్ణయించడం, ఇకపై పార్టీ కమిటీలే అన్ని నిర్ణయాల్లో కీలక పాత్ర వహిస్తాయనే సంకేతాలతో వీటిని దక్కించుకునేందుకు నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారు. మరోవైపు పార్టీ పదవులతో సరిపుచ్చకుండా, పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పదేళ్లపాటు సైనికుల్లా పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని, ఇప్పటికే జాప్యం చేశారని, ఇంకా జాప్యం చేస్తే ఎలా అని పదవులను ఆశిస్తున్న ఆశావహులు ఒత్తిడి తెస్తున్నారు. మొత్తంగా పార్టీ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణుల్లో సందడి మొదలైంది.

2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు

కాంగ్రెస్‌లో మండల, బ్లాక్, డీసీసీ పదవుల్లో సీనియర్లకే ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. 2017 నుంచి పార్టీలో ఉన్నవారికే పదవులు ఇవ్వాలని సూచించారు. పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణపై బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో ఆమె ఈ మేరకు కీలకమైన సూచనలు చేశారు. పార్టీ మండల అధ్యక్షులు మొదలు బ్లాక్ కాంగ్రెస్, డీసీసీ అధ్యక్ష పదవుల్లో ఈ నియమం పాటించాలని ఆదేశించారు. మహిళలు, యువతకు ప్రాధాన్యం పెంచాలని సూచించారు. డీసీసీలు, మండల, బ్లాక్ కమిటీలే ఇకపై పార్టీలో క్రియాశీలక పాత్ర వహిస్తాయని, ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికలోనూ డీసీసీల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని ఇప్పటికే సంకేతాలివ్వడంతో ఈ పదవులు దక్కించుకునేందుకు నేతల్లో పోటీ మొదలైంది. సంస్థాగత ఎన్నికల నిర్వహణ నిమిత్తం జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా

- మిగతా 7వ పేజీలో...

నామినేటెడ్ మరింత జాప్యమేనా?

సంస్థాగత కమిటీల నియామకాలకు పార్టీ సన్నాహాలు చేస్తుండడంతో నామినేటెడ్ పదవుల పంపకం మరింత జాప్యమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్న పదేళ్ల పాటు పార్టీని అంటిపెట్టుకొని ఉండడంతో పాటు, బీఆర్ఎస్‌ను దీటుగా ఎదుర్కొన్న నాయకులు, అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్ ఆశించి భంగపడ్డ వారు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించిన నాయకులు రేపో, మాపో నామినేటెడ్ పదవులు వస్తాయని సంబరపడ్డారు. ఈ నేపథ్యంలో తాజాగా పార్టీ సంస్థాగత కమిటీల నియామకాల ఏర్పాటుకు సన్నాహాలు మొదలవడంతో మరికొంత కాలం వేచి ఉండకతప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కొందరు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న జిల్లా, నియోజకవర్గస్థాయి నాయకులకు పార్టీ డీసీసీ అధ్యక్షులుగా, ఇతర కీలక పదవులు అప్పగిస్తారనే చర్చ సైతం సాగుతోంది. దీంతో నామినేటెడ్ పదవుల ఆశావహుల్లో ఒకింత గందరగోళం నెలకొంది. పార్టీలో నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నవారికి వాటిని ఇవ్వాల్సిందేనని, రెండోతరం నాయకులకు పార్టీ బాధ్యతలు అప్పగించాలనే సూచనలు కొందరు సీనియర్ల నుంచి వస్తున్నాయి.

ఉమ్మడి జిల్లాకు పరిశీలకుల నియామకం

జిల్లాకు ఇద్దరు చొప్పున

భువనగిరి టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాలతో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీకి పీసీసీ పరిశీలకులను నియమిస్తూ పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి.మహేష్‌కుమార్‌గౌడ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాకు ఇద్దరు చొప్పున పరిశీలకులను నియమించారు. యాదాద్రి జిల్లాకు లకావత్ ధనవంతి, డాక్టర్ పులి అనిల్‌కుమార్‌ను, సూర్యాపేట జిల్లాకు డాక్టర్ బి.మురళీనాయక్, శత్రు బిజ్జిని, నల్లగొండ జిల్లాకు వి.శ్రీహరిముదిరాజ్, నసీర్ అహ్మద్‌ను నియమించారు. అదేవిధంగా యాదాద్రికి చెందిన పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిశీలకుడిగా, టి.బెల్లయ్య నాయక్‌ను నాగర్‌కర్నూలు జిల్లాకు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌ను జనగామ జిల్లాకు, కొండేటి మల్లయ్య, పున్న కైలాష్‌నేతను ములుగు జిల్లాకు పరిశీలకులుగా నియమించారు. పీసీసీ పరిశీలకులు జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో కలిసి పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేయాలని పీసీసీ అధ్యక్షుడు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



ఇంటికి పయనం

నేటి నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు

వేసవి సెలవులు రావడంతో హాస్టల్ విద్యార్థులు ఇంటిబాట పట్టారు. ఈనెల 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం జిల్లాలోని గురుకుల హాస్టల్ విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల్లోని హాస్టళ్లలో ఉండి విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు ప్రోగ్రెస్ రిపోర్టులు తీసుకొని ఇంటికి పయనమయ్యారు. వారితోపాటు తల్లిదండ్రులు రావడంతో నల్లగొండ బస్టాండ్ కిటకిటలాడింది. విద్యార్థులు స్నేహితులకు వీడ్కోలు పలికి, వారి సామగ్రి తీసుకొని స్వగ్రామాలకు చేరారు.

స్టాఫ్ ఫొటో గ్రాఫర్- ఆంధ్రజ్యోతి, నల్లగొండ

అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలి

- టీబీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం



వేములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మెడికల్ స్టోర్‌ను పరిశీలిస్తున్న జాయింట్ డైరెక్టర్(టీబీ) డాక్టర్ రాజేశం

వేములపల్లి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): పీహెచ్‌సీలకు వచ్చే రోగులకు అవసరమైన మందులను నిత్యం అందుబాటులో ఉండేలా చూసుకోవాలని జాయింట్ డైరెక్టర్(టీబీ) డాక్టర్ రాజేశం అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన డీఎంహెచ్‌వో శ్రీనివాస్‌తో కలిసి సందర్శించారు. పీహెచ్‌సీలోని ఫార్మసీ, స్టోర్‌రూమ్, పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం రాజేశం మాట్లాడుతూ ఫార్మసీ స్టోర్‌లోని మందుల కాలపరిమితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రోగులకు సరైన మందులు అందించాలని అన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాల్లో ఎవరికైనా టీబీ అనుమానిత లక్షణాలు ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

చిన్నారులకు అవసరమైన వ్యాక్సిన్లతోపాటు పాము, తేలుకాటు వంటి ఇంజక్షన్లను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం డీఎంహెచ్‌వో శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, రోగుల పట్ల సహృదయ వాతావరణంలో మెలగాలన్నారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. వారివెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో కేస రవి, జిల్లా ఫార్మసీ సూపర్‌వైజర్ వీరారెడ్డి, పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ సుచరిత పాల్గొన్నారు.

'భూభారతి' చరిత్రలో నిలిచిపోయే చట్టం

కలెక్టర్ ఇలా త్రిపాఠి



కేతేపల్లిలో సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, చిత్రంలో నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం

నార్కట్‌పల్లి, కేతేపల్లి, కట్టంగూరు, చిట్యాల, నకిరేకల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూభారతి చరిత్రలో నిలిచిపోయే బృహత్తర చట్టమని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం నార్కట్‌పల్లి, కేతేపల్లి, కట్టంగూరు, చిట్యాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భూ వివాదాలేమైనా ఉంటే గతం మాదిరిగా కోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా భూభారతి ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. సమస్య స్థాయిని బట్టి తహసీల్దార్ మొదలు కలెక్టర్ పరిధిలోనే వివాదాలను పరిష్కరించుకోవచ్చన్నారు. జూన్ 2 నుంచి భూమి ఉన్న ప్రతీ యజమానికి గుర్తింపు కార్డు భూదార్ అందజేస్తామన్నారు. ఏటా డిసెంబరు చివరి వారంలో రైతు సదస్సులు నిర్వహించి ఆ రెవెన్యూ గ్రామ పరిధిలోని రైతుల భూ వివరాలు ప్రకటిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మండలంలోని నక్కలపల్లి, శాపల్లి, తొండ్లాయి గ్రామాలకు చెందిన రైతులు కొందరు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న వివాదాలను కలెక్టర్ దృష్టికి తేగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 65వ నెంబరు జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన వారికి పరిహారం త్వరలోనే అందుతుందన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్‌ఏఐ పీడీకి లేఖరాస్తానని హామీ ఇచ్చారు. రైతుల భూహద్దులు మ్యాపింగ్ చేసి ఆన్‌లైన్‌లో ఉంచుతామన్నారు. రెవెన్యూ అధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగించే అధికారం కొత్త చట్టానికి ఉందని హెచ్చరించారు. ఎవరైనా మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకుంటే 30రోజుల్లో తహసీల్దార్ దీన్ని పరిష్కరించకుంటే 31వ రోజు ఆటోమెటిక్‌గా మ్యుటేషన్ అవుతుందన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, ప్రభుత్వం 'ధరణి' స్థానంలో నూతనంగా తెచ్చిన 'భూభారతి'తో భూములపై రైతులకు దక్కాల్సిన అన్ని రకాల హక్కులు దక్కుతాయన్నారు. ఈ చట్టంతో రైతుల భూ సమస్యలు 99శాతం మండల స్థాయిలోనే పరిష్కారమవుతాయన్నారు. కేతేపల్లి నిమ్మలమ్మ చెరువును పట్టా భూముల పేరుతో పూడ్చుతున్న వారిపై చర్యలు తీసుకుని, నీటి నిల్వ సామర్థ్యాన్ని కాపాడాలని స్థానికులు కోరారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని పూడ్చివేతలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం కట్టంగూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, పౌరసరఫరాలశాఖ డీఎం హరీష్, ఆర్డీవో అశోక్‌రెడ్డి, నకిరేకల్ మునిసిపల్ కమిషనర్ బాలయ్య, చిట్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ నర్రా వినోద, తహసీల్దార్లు ఎల్.వెంకటేశ్వర్‌రావు, ఎన్.మధుసూదన్‌రెడ్డి, గుగులోతు ప్రసాద్, కృష్ణనాయక్, జమీరుద్దీన్, నాయకులు బత్తుల ఊశయ్య, దార యాదయ్య, బింగి కొండయ్య, బండ సాగర్‌రెడ్డి, జెరిపోతుల భరత్, సిద్ధగోని స్వామిగౌడ్, నట్టు సత్తయ్య, వేముల సత్యం, ఎస్‌కె.లతీఫ్, బయ్య ముత్తయ్య, కె.సైదులు, కె.శ్రీనివాసయాదవ్, కోట పుల్లయ్య, కె.మహేందర్‌రెడ్డి, మట్టి సాల్మన్, బీరం జాన్‌రెడ్డి, మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, ఏనుగు రఘుమారెడ్డి, పాల్గొన్నారు.

ధాన్యం ఎగుమతి వేగవంతం చేయాలి

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాల్లోన్ని ధాన్యం ఎగుమతులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని జీకే.అన్నారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.కొనుగోలు చేసిన ధాన్యం ఎగుమతి కావడం లేదని,దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వాతావరణంలో మార్పులతో వర్షాలు కురిస్తే తీవ్ర నష్టం జరుగుతుందని రైతులు వివరించారు. అనంతరం కలెక్టర్ ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. కేంద్రంలో సుమారు 150 రాశులు ఉన్నాయని, వెంటనే కొనుగోళ్ల వేగవంతం చేసి మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్‌తో మాట్లాడి లారీలు ఏర్పాటు చేయించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో వై.అశోక్‌రెడ్డి, డీఎస్‌వో పత్యానాయక్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్, తహసీల్దార్ శ్రీనివాస్, ఉన్నారు.

భూసమస్యలు పరిష్కరించేందుకే భూభారతి : పొంగులేటి



సూర్యాపేట జిల్లా నూతనకల్‌లో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నూతనకల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న భూసమస్యలు పరిష్కరించడానికే భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. బుధవారం సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో తెచ్చిన ధరణి చట్టం ఒక కుటుంబానికే పనికివచ్చిందన్నారు. భూభారతి చట్టం జూన్ 2 నుంచి అమల్లోకి వస్తుందన్నారు. తహసీల్దార్ స్థాయి అధికారే వచ్చి రూపాయి ఖర్చు లేకుండా రైతుల సమస్యలు పరిష్కరిస్తారన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న సాదాబైనామాల దరఖాస్తుదారులందరికీ పట్టాలు ఇస్తామన్నారు. భూభారతి చట్టం పూర్తిస్థాయిలో ప్రజల్లోకి వెళ్లడంలో అధికారులు బాధ్యత వహించాలన్నారు.

ఉగ్రవాదుల దాడి అత్యంతహేయం

రామగిరి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమని, మానవత్వానికే ఒక మచ్చ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. జమ్మూ కశ్మీర్ పహల్‌గామ్‌లో జరిగిన దాడిని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడి దేశంలోని హిందువులందరినీ అవమానించే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై ఉద్యమించాలని, ఇలాంటి అమానుష చర్యలు జరగకుండా ప్రతీ భారతీయుడు గళం విప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు పిల్లి రామరాజు యాదవ్, చింతల ముత్యాలరావు, మంగనపల్లి కిషన్‌రావు, ఓరుగంటి వంశీ, పోతేపాక లింగస్వామి, మిర్యాల వెంకటేశం, రావెళ్ల కాశమ్మ, పకీర్ మోహన్‌రెడ్డి, పాశం శ్రీనివాస్‌రెడ్డి, సాయికిరణ్, తార, నీరజ, పిన్నింటి నరేందర్‌రెడ్డి, దేవి, గడ్డం మహేశ్, ఏరుకొండ హరి పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, నాయకులు

పార్టీని మరింత బలోపేతం చేయాలి

మీనాక్షి నటరాజన్



హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మీనాక్షి నటరాజన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, చౌటుప్పల్ టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల నాటికి గ్రామ స్థాయిలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో బుధవారం మీనాక్షి నటరాజన్‌ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పలు విషయాలు చర్చించారు. తనతో పాటు ఎంపీ గా పని చేసిన మీనాక్షి నటరాజన్‌ను మొదటి సారిగా రాజగోపాల్‌రెడ్డి కలిసి జిల్లాల వారీగా ఇన్‌చార్జీలు, పార్టీ బలోపేతం, స్థానిక ఎన్నికల నిర్వహణ తదితర విషయాలను చర్చించారు. ప్రభుత్వంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో మరింత క్రియాశీలక పాత్ర పోషించాలని రాజగోపాల్‌రెడి కి ఆమె సూచించారు. కాగా, గాంధీ భవన్‌లో ఈ ఇరువురు నేతల కలయికకు రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుందన్న చర్చ సాగుతోంది.

తల్లీకుమార్తెల మృతిపై వీడని మిస్టరీ

- హత్యా.. ఆత్మహత్యా తేల్చడంలో జాప్యం

•7లో..

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంఈవో నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. బుధవారం కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6,7,8,9 తరగతుల విద్యార్థుల వార్షిక ఫలితాలను ప్రకటించి విద్యార్థులకు ప్రగతి నివేదికలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లెల జనార్దన్‌రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాసులు, జాన్‌నాయక్, శ్రీనివాసచారి, శివ ప్రసాద్‌రెడ్డి, సరస్వతి, నీరజ, శ్రీదేవి, నాగార్జున, బాలాజి, బాబు, మధు ఉన్నారు.

ఎం.మల్లేపల్లిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

చింతపల్లి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎం.మల్లేపల్లిలోని కుర్మచాల రామచంద్రస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు నిత్య పూజలు, అభిషేకం చేసి శాస్త్రోక్తంగా పూజలు జరిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వైద్యుల రవీంద్రనాథ్‌శర్మ, శ్రీనాథ్‌శర్మ, ప్రవీణ్‌కుమార్‌శర్మ, గాదేభాట్ల బాలయ్యశర్మ, సోమనాథ్‌శర్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొర్రీలు.. తూకాల్లో కోతలు



- ధాన్యాన్ని విక్రయించేందుకు అన్నదాతల అవస్థలు
- లారీలు, గన్నిబ్యాగుల కొరతతో నిలిచిన కాంటాలు
- కేంద్రాల్లోనే పడిగాపులు కాస్తున్న రైతన్నలు
- వర్షం భయంతో ఆందోళనలో రైతులు

ఆరుగాలం కష్టించి పండించిన పంటను కాపాడుకునేందుకు, ధాన్యాన్ని అమ్ముకునేందుకు అన్నదాతలు కంటిమీద కునుకు లేకుండా అష్టకష్టాలు పడుతున్నారు. పంట చేతికొచ్చిన తర్వాత విక్రయించే క్రమంలో మిల్లర్లు పెట్టే కొర్రీలు, కొనుగోలు కేంద్రాల్లో పలు రకాల ఇబ్బందులు, అకాల వర్షాలు వచ్చే పరిస్థితులు రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.
- ఆంధ్రజ్యోతి, తిరుమలగిరి(సాగర్),

మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనగోలు కేంద్రాల్లో 20 రోజులు దాటినప్పటికీ రైతుల ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి మిల్లులకు చేరవేయడంలో సంబంధిత అధికారులు విఫలమవుతు న్నారు. మండు వేసవికాలం కావడంతో కేంద్రాలకు రైతులు తీసుకొచ్చిన ధాన్యానికి వారంలోపే సరైన తేమ శాతం వచ్చినప్పటికీ పలు కారణాలతో మిల్లులకు ఎగుమతి చేసే విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మండలంలో మొత్తం ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు రూపంలో, కాంటాలు వేసిన ధాన్యం ఎగుమతి చేయాల్సింది. ఇంకా సుమారు 60వేల క్వింటాళ్ల వరకు ఉండవచ్చని అంచనా.

సకాలంలో లారీలు రాక..

పలు కేంద్రాల్లో ఎగుమతి చేసేందుకు వీలుగా ధాన్యాన్ని బస్తాల్లో నింపి కాంటాలు వేసినప్పటికీ సకాలంలో అవసరమైన లారీలను పంపించడంలో కాంట్రాక్ట్ దక్కించుకున్న వారు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ సమస్యను పర్యవేక్షించడంలో జిల్లా అధికారులు నిర్లక్ష్యం చేయడంలో ధాన్యం ఎగుమతి విషయంలో తీవ్ర సమస్య ఏర్పడింది. దీంతో కాంటాలు వేసినప్పటికీ మూడు, నాలుగు రోజుల తరబడి కేంద్రాల్లోనే రైతుల ధాన్యం నిల్వ ఉండడంతో మిల్లులకు తరలించిన తర్వాత తరుగు పేరిట మిల్లు యజమానులు కొర్రీలు పెడుతుండడంతో రైతులు నిర్వాహకులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ప్రతి సెంటర్ నుంచి కనీసం మూడు నుంచి నాలుగు లారీలను నిరంతరం పంపిస్తేనే ధాన్యం ఎగుమతి ప్రక్రియ సజావుగా సాగుతుంది. లేకుంటే ఈ ప్రక్రియ ప్రహసనంగా కొనసాగుతూనే ఉంటుందని, తాము కేంద్రాల్లోనే పడిగాపులు కాయాల్సి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

హమాలీల కొరత

సరైన తేమ శాతం వచ్చిన ధాన్యానికి కాంటాలు వేసేందుకు మండలంలోని పలు కేంద్రాల్లో హమాలీల కొరత కూడా వేధిస్తుంది. కొంపల్లి, తిరుమలగిరి, రంగుండ్ల కేంద్రాల్లో హమాలీల సమస్య ఎక్కువగా ఉందని నిర్వాహకులు, రైతులు పేర్కొంటున్నారు. వేసవికాలం కావడంతో ఆయా కేంద్రాల్లో పనిచేసే హమాలీలు ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే కాంటాలు వేస్తుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొంపల్లిలో ఈ సమస్య ఎక్కువగా ఉంది. లారీలు వచ్చేసరికి ధాన్యం కాంటా వేసి ఉంచకపోవడంతో ఎదురుచూడాల్సి వస్తుందని రైతులు, లారీ డ్రైవర్లు పేర్కొంటున్నారు.

గన్నీ సంచుల కొరత

ఈ సీజన్‌లో పెద్దఎత్తున రైతులు ధాన్యాన్ని పండించడంతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం పోటెత్తుతోంది. ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఐకేపీ ఆధ్వర్యంలో ఎనిమిది, పీఏసీఎస్ ఆధ్వర్యంలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేశారు. సరైన తేమశాతం వచ్చినప్పటికీ గన్ని బ్యాగుల సరఫరా సరిగా లేకపోవడంతో కాంటాలు వేయడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మండలంలో మేఘ్యాతండా కు, నేతాపురం, రాజవరం, కొంపల్లి, చిలకాపురం, రంగుండ్ల, తిరుమలగిరి(సాగర్), అల్వాల, చింతలపాలెం, బోయగూడెం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పెద్దఎత్తున పేరుకుని ఉన్నాయి. ఈ కేంద్రాల్లో ఎప్పటికప్పుడు లారీల ద్వారా ధాన్యం ఎగుమతి చేయడానికి కనీసం ప్రతి కేంద్రానికి 8 నుంచి 10వేల గన్ని బ్యాగ్‌లు అందుబాటులో ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు.

రైతుల పాలిట భారంగా




కాంటా వేసినప్పుడు వచ్చిన తూకానికి మిల్లుల వద్దకు వెళ్లేసరికి తేడా రావడంతో ఆ భారాన్ని రైతులపై మోపేందుకు మిల్లర్లు, నిర్వాహకులు ప్రయత్నిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కేంద్రాల్లో సరైన తేమశాతం వచ్చినప్పటికీ మిల్లుల వద్దకు వెళ్లే సరికి తేమశాతం సరిగా లేదని చెప్పి మిల్లు యజమానులు 40కేజీల బస్తాకు రూ.2కేజీల చొప్పున కోత పెడుతున్నట్లు రైతులు ఆవేదన చెందుతున్నారు. లారీల కొరత వేధిస్తుండడంతో తమ ధాన్యం ఎగుమతి అయ్యేందుకు లారీ డ్రైవర్లను కూడా బతిమలాడాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో 40కేజీల బస్తాకు రూ.3 చొప్పున డ్రైవర్లకు ముట్టచెప్పాల్సి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. క్వింటాకు, హమాలీలకు రూ.45 చెల్లించాల్సి ఉండగా రూ.50 డిమాండ్ చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. పలు కొనుగోలు కేంద్రాల్లో ఈ విధం గా జరుగుతుందని ఆరోపిస్తుండడం గమనార్హం.

బస్తాలు లేకపోవడంతో కాంటాలు వేయట్లేదు



సుమారు 10 రోజుల క్రితం కేంద్రానికి ధాన్యాన్ని తెచ్చాం. ఐదు రోజుల క్రితం తేమ శాతం కూడా వచ్చింది. అయితే కేంద్రాల్లో బస్తాలు లేకపోవడంతో కాంటాలు పెట్టట్లేదు.
- దేవరకొండ సైదమ్మ, రైతు, కొంపల్లి

లారీలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం



కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చి పది రోజులైంది. అయినప్పటికీ లారీలు సకాలంలో రాకపోవడంతో కాంటాలు వేయట్లేదు. వర్షం వస్తే ధాన్యం తడుస్తుందని ఆందోళనగా ఉంది. అధికారులు తక్షణమే స్పందించి లారీలను పంపించి మిల్లులకు ఎగుమతి చేయించాలి.
- పొలెపల్లి గురవయ్య (రైతు, రాజవరం)

రైతుల పైనే భారం మోపుతున్నారు



మూడెకరాల ధాన్యం తీసుకొచ్చి 20 రోజులైంది. 12రోజుల క్రితం తేమశాతం కూడా వచ్చింది. కాంటాలు ఎప్పుడు పెడ్తారో అర్థం కావడం లేదు. ఒక క్వింటాకు రూ.50 హమాలీ, లారీ డ్రైవర్లకు రూ.3 ఇవ్వాలంటున్నారు. తరుగుతోపాటు ఇతర భారమంతా రైతులపైనే మోపుతున్నారు.
- అంగోతు పూల్యా (రైతు, రంగుండ్ల)

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



ఆలయం వద్ద మహిళలతో కలిసి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

తిరుమలగిరి(సాగర్), ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గర్కునట్‌తండాలో సీతారామచంద్రస్వామి ఆలయ ప్రతిష్ఠాపనలో పాల్గొని మాట్లాడారు. తండావాసులు ఐక్యమత్యంతో కలిసిమెలసి ఉండాలన్నారు. తండా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఆలయ అభివృద్ధి కోసం రూ.2.50లక్షలను విరాళంగా అందచేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంగోతు భగవాన్‌నాయక్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కలసాని చంద్రశేఖర్, డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం సాగర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు భిచ్యానాయక్, రంగసాయి, లాలునాయక్, నాయకులు కృష్ణనాయక్, కిషన్‌నాయక్, మునినాయక్, భద్రినాయక్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి కూలీలకు రూ.600 కూలి ఇవ్వాలి'

దేవరకొండ, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు ప్రతిరోజు రూ.600 గిట్టుబాటు అయ్యేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దేవరకొండ మండలం తాటికోలులో ఉపాధిహామీ కూలీల సమస్యలు అడిగి తెలుసుకొని మాట్లాడారు. ఉపాధిహామీ కూలీలకు వారంలోగా చేసిన పనులకు కూలీ ఇవ్వాలని చట్టంలో ఉన్నప్పటికి అమలు చేయడంలేదన్నారు. ఉపాధి కూలీలు వేతనాలు అందక ఇబ్బందులుపడుతున్నారన్నారు. ఉపాధి కూలీలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వేసవి కావడంతో ఉపాధి కూలీలకు టెంట్, మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అంజమ్మ, ఎల్లమ్మ, లాలయ్య, బుచ్చమ్మ పాల్గొన్నారు.

గురుకుల కళాశాల విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండలంలోని శ్రీనివాస్‌నగర్‌లో గల బీసీ గురుకుల కళాశాల విద్యార్థినిలు 82శాతం ఉత్తీర్ణత సాధించి ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.ఉమాదేవి బుధవారం తెలిపారు. జటావత్ అఖిల సీనియర్ బైపీసీ విభాగంలో 992 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి 4వ ర్యాంకు, కె.నవ్యశ్రీ జూనియర్ ఎంపీసీ విభాగంలో 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి 2వ ర్యాంకును సాధించిందన్నారు. సీనియర్ బైపీసీలో గౌతమి 981, పూజిత 971, ఎంపీసీలో హన్సిక 986, రేవతి 986, సీఈసీఓ మల్లిక 910 మార్కులు సాధించినట్లు తెలిపారు.


భగత్‌సింగ్ ఆశయాలు సాధించాలి

చింతపల్లి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): భగత్‌సింగ్ ఆశయాలు సాధించాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం భగత్‌సింగ్ 94వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. నివాళి అర్పించిన వారిలో మండల కార్యదర్శి ఉడుగుంట్ల రాములు, గణేష్, కృష్ణయ్య, యాదయ్య, శ్రీను పాల్గొన్నారు.

రజతోత్సవసభను విజయవంతం చేయాలి

వేములపల్లి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభలో బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కట్టా మల్లేష్‌గౌడ్ అన్నారు. మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో బుధవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలనలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న తెలంగాణ నేడు కాంగ్రెస్ పాలనలో అధమ స్థాయికి పడిపోయిందన్నారు. కార్యక్రమంలో కాట్రగడ్డ రాజగోపాల్‌రావు, నక్క శేఖర్, పెదపంగ సైదులు, ధూపాటి సందీప్, శ్రీధర్, రాము, నాగయ్య, వెంకటయ్య, చంటి, వేణు, సైదిరెడ్డి, ప్రభాకర్, నరేష్, శ్రీను, రాము, సైదులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉత్తమ ర్యాంకులు : ఎమ్మెల్యే



వంశీని అభినందిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): కష్టపడి చదివితే ఉత్తమ ర్యాంకులు సాధించవచ్చని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఇంటర్ ఫలితాల్లో ర్యాంక్ సాధించిన కుమ్మరి వంశీని బుధవారం కార్యాలయంలో అభినందించారు. పట్టణంలోని ఎస్వీ మోడల్ స్కూల్‌లో పదో తరగతి వరకు, కేఎల్ఎన్ కళాశాలలో ఇంటర్ విద్యనభ్యసించిన వంశీ ఇంటర్‌లో 992/1000 మార్కులు సాధించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఓరుగంటి శ్యాంసుందర్, విశాలక్ష్మి, నాగలక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాల్పులు జరిపిన దుండగులను కఠినంగా శిక్షించాలి



సాగర్ హిల్‌కాలనీలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మను దహనం చేస్తున్న జేఏసీ నాయకులు

మిర్యాలగూడ టౌన్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): కశ్మీర్ లోయలో కాల్పులు జరిపిన దుండగులను కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. పహల్గాం దాడిలో మృతిచెందిన వారికి అమరవీరుల పార్కులో బీసీ సంఘా ల నేతలు నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మహేష్‌గౌడ్, బంటు వెంకటేశ్వర్లు, మునుకుంట్ల సైదులు, వీర రాజు, సతీష్, శ్రీనివాస్, జగన్ పాల్గొన్నారు.

● దేవరకొండ : కాశ్మీర్‌ల పర్యాటకులపై విచక్షణారహితంగా దాడి చేసిన ఉగ్రవాదులను కేంద్రం అంతమొందించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహరెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉగ్రవాదాన్ని కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. దేశ పౌరులంతా ఈఘ టనను ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.

● కొండమల్లేపల్లి : బీజేవైఎం ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి చౌరస్తా వద్ద పాకిస్తాన్ టెర్రరిస్టుల దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు చనగోని శివ, ఎండీ. జహీర్, నెల్లికంటి గోపి, గంట శ్రీనివాస్ పాల్గొన్నారు.

● మాడ్గులపల్లి : మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో పాకిస్తాన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ భారతప్రభుత్వం ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి తరిమి వేయాలన్నారు. కార్యక్రమంలో బొమ్మకంటి నరసింహా, పల్నాటి రాంరెడ్డి, దశరధ, లక్ష్మణ్, యాదగిరి, నాగరాజు, గురుస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గంగరాజు పాల్గొన్నారు.

● నాగార్జునసాగర్ : సాగర్ హిల్‌కాలనీలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రమేష్‌జీ, వర్గక సంఘం నాయకులు కిశోర్, శంకర్, నజీర్, గణేష్, మున్నా, రామస్వామి, యోహాను, రాము, రాములు, గురువయ్య, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



నేరేడుగొమ్ము ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పత్రాలు అందజేస్తున్న ఎంఈవో

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠ శాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని కొండమల్లేపల్లి ఎంఈవో నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. బుధవారం నిర్వహించిన బడిబాటలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరం కొండమల్లేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో అన్ని పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లెల జనార్దన్‌రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాసులు, జాన్‌నాయక్, శ్రీనివాసచారి, శివ ప్రసాద్‌రెడ్డి, సరస్వతి, నీరజ, శ్రీదేవి, నాగార్జున, బాలాజి, బాబు, మధు, సైదులు, గణేష్, పద్మప్రియ, శోభరాణి, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

● త్రిపురారం : మండలంలోని బెజ్జికల్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ ముందస్తు బడిబాట కార్యక్రమం ఎంఈవో రమావత్ రవి బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో రామవత్ రవి మాట్లాడుతూ ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం తేవాలని ఉపాధ్యాయులను కోరారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి బడి ఈడు పిల్లల తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాల్లోనే చేర్పించాలని కోరారు. సర్కారు బడుల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం పుస్తకాలు, నోట్‌బుక్స్ డ్రస్సులు అందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జొన్నలగడ్డ సైదులు, ఎఎపీసీ చైర్మన్ వంగాల దుర్గ, ఉపాధ్యాయులు నాగరాణి, హరి పాల్గొన్నారు.

● దేవరకొండ : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు ఎంఈవో ఒంటెపాక రఘు అన్నారు. బుధవారం నేరేడుగొమ్ము మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రాణిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం 5వతరగతి పూర్తయిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పత్రాలు అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు తులా శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయురాలు గడ్డం మౌనిక, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పులికంటి సుధాకర్, ఉపాధ్యాయులు ఇంతియాజ్, కల్పన, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



త్రిపురారం : బడిబాటలో పాల్గొన్న ఎంఈవో, ఉపాధ్యాయులు, విద్యార్థులు

యంత్రాలతో కుంటను పూడిస్తే చర్యలు : ఆర్డీవో రమణారెడ్డి



ధనకుంటను పరిశీలిస్తున్న ఆర్డీవో రమణారెడ్డి

డిండి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): యంత్రాల సాయంతో కుంటను పూడిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి హెచ్చరించారు. డిండి గ్రామ సర్వేనంబర్ 14లో ఉన్న ధనకుంటను బుధవారం ఆయన పరిశీలించారు. భౌగోళికంగా కుంట ఆనవాళ్లను తొలగించే ప్రయత్నం చేస్తే చట్టపర మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు కుంటను పూడ్చి లేఅవుట్ చేస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆర్డీవో విచారణ చేపట్టారు. ధనకుంట తమ పట్టా భూమిలో ఉందని భూమి యజమానులు ఆర్డీవో దృష్టికి తీసుకుపోయారు. సర్వేనంబర్ 14కు సంబంధించిన పూర్తి వివరాలు (రికార్డులు) అందజేయాలని భూమి హక్కుదారులను ఆర్డీవో ఆదేశించారు. తహసీల్దార్ అంబటి ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, సర్వేయర్ ముత్యయ్య, నీటిపారుదలశాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ కర్తార్, దుబ్బ రాకేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

కక్ష సాధింపుతోనే అగ్రనేతలపై చార్జిషీటు

మిర్యాలగూడ టౌన్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): రాజకీయ కక్ష సాధింపు కోసమే కాంగ్రెస్ చీఫ్ సోనియా, ఆ పార్టీ ఎంపీ రాహుల్‌గాంధీల పేర్లు చార్జిషీటులో పొందుపరిచారని కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నీరుకంటి నారాయణ అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశం కోసం ఆస్తులన్నీ దానమిచ్చిన కుటుంబంపై అర్థికారోపణలు అవాస్తమన్నారు. సమావేశంలో నాయకులు కుప్పాల సుబ్బారావు, పసుపులేటి శివ, నాగేంద్రబాబు, వెంకటేశ్వర్లు, వీరన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్

తిరుమలగిరి(సాగర్), ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అసత్య ఆరోపణలు మానుకోవాలని హాలియా మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కలసాని చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బొకమంతులపాడు సంఘటనకు సంబంధించి దళిత యువతి మృతి విషయంలో నోముల భగత్ శవ రాజకీయాలు చేయడం సరైందికాదన్నారు. ఎ ఇప్పటికైనా ఇలాంటి చర్యలకు పాల్పడకుండా భగత్ హుందాగా వ్యవహరించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గజ్జెల వెంకన్న, అనుముల సాలయ్య, వెంకన్న, అద్దాల మల్లయ్య పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

గుడిపల్లి(పెద్దఅడిశర్లపల్లి), ఏప్రిల్23 (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలిక లాభాలు వచ్చే ఆయిల్‌పామ్ పంటను సాగు చేయాలని పతాంజలి ఆయిల్ పామ్ కంపెనీ నల్లగొండ జిల్లా మేనేజర్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని రోళ్లకల్లు గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని, ప్రతి నెల ఆయిల్ పామ్ ద్వారా రైతులు ఆదాయం పొందవచ్చు అని అన్నారు. ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని, నీటి వసతి ఉన్న ప్రతి రైతు ఆయిల్ పామ్ సాగు చేయాలని రైతులకు సూచించారు.

రేపు భూభారతి అవగాహన సదస్సు

వేములపల్లి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని సల్కునూరు ఎక్స్‌రోడ్డు వద్ద ఈనెల 25న నిర్వహించనున్న భూభారతి అవగాహన సదస్సును విజయవంతం చేయాలని తహసీల్దార్ పుష్పలత కోరారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, మండల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి కొత్తగా తీసుకొచ్చిన భూభారతిపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించేందుకుగాను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ కోటేశ్వరి, ఏవో కిషన్‌నాయక్, ఆర్ఐలు మహేందర్‌రెడ్డి, స్పందన, వైద్యాధికారి సుచరిత, ఏపీఎం నిజాముద్దీన్, ఏపీవో మీరాజుద్దీన్, ఏఈవో నితిన్ తదితరులు పాల్గొన్నారు.

జీరో అకౌంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యార్థులు ఎస్‌బీఐ అందించే జీరో అకౌంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కొండమల్లేపల్లి బ్రాంచి మేనేజర్ సందీప్ కోరారు. బుధవారం కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జీరో అకౌంట్ ఖాతాలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు మల్లెల జనార్దన్‌రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాసులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

దేవరకొండ, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): దేవరకొండ గిరిజన గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికిగాను అడ్మీషన్లు జరుగుతున్నవని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరిప్రియ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి డిగ్రీ ప్రథమ సంవత్సరానికి దరఖాస్తు చేసుకునేవారు కళాశాలను సంప్రదించాలన్నారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో ఉత్తీర్ణులైన మహిళ విద్యార్థినుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. కళాశాలలో బీఏ, బీకం, బీఎస్‌ఈ, సైన్స్, లైఫ్ సైన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

చింతపల్లి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని నాగార్జునా స్కూల్ విద్యార్థులు మంగళవారం రాత్రి వార్షికోత్సవం నిర్వహిం చారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్ర మంలో పాఠశాల కరస్పాండెంట్ బాదేపల్లి పులిరాజ్‌గౌడ్, ఈద భాస్కర్, సదానందాం, జంగిటి ఝస్సీ తదితరులు పాల్గొన్నారు.

మేడేను విజయవంతం చేయాలి

దేవరకొండ, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి కోరారు. దేవరకొండలో బుధవారం వాల్‌పోస్టర్ విడుదల చేశారు. మేడే వేడుకలను వాడ, వాడలా నిర్వహించాలన్నారు. కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు, షైనొద్దిన్, బుచ్చయ్య, తోటపల్లి నరేష్, హుస్సేన్ పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



పెద్దవూర, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్మగూడెం ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డేను బుధవారం ఘనంగా నిర్వహించారు. 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు ఎంఈవో తరి రాము ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మన్నెం వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బాషిపాక లక్ష్మీసురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు మహమ్మద్ రహీం, నామిరెడ్డి ప్రశాంతి, ఉప్పునూతల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.